## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:90 | ఆదివారం అక్టోబరు 26 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ఈ దశాబ్దం మోదీదే:

## ఏపీ సీఎం చంద్రబాబు




- ఈ దశాబ్దం మోదీదే: ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణన.
- ఎన్డీయే ప్రగతిశీల ప్రభుత్వం: చంద్రబాబు కొనియాడారు.
- బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే విజయం: చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు, త్వరలో ప్రచారం చేస్తారు.

ఈ దశాబ్దం మోదీదే అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. ఎన్డీయే ప్రగతిశీల ప్రభుత్వమని కొనియాడారు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో భాగంగా వ్యాఖ్యలు చేశారు. త్వరలో జరగబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు. బిహార్ సీఎం నీతీశ్ కుమార్, అధికార కూటమి అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తానని వెల్లడించారు. పేజి 2లో ▶

## మొంథా తుపాను హెచ్చరికలు.. అధికారులతో పవన్ టెలీకాన్ఫరెన్స్



విజయవాడ: 'మొంథా' తుపానును ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని కాకినాడ జిల్లా కలెక్టర్, యంత్రాంగాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. కాకినాడ పరిసరాల్లో తీరం దాటే అవకాశం ఉందన్న వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్, అధికారులతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సముద్రతీరం ఉన్న తుని, పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్ నియోజక వర్గాలతోపాటు తాళ్లరేవు మండలంపైనా తుపాను ప్రభావం ఉంటుందని వాతావరణశాఖ అంచనాల దృష్ట్యా.. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలన్నారు. పేజి 2లో ▶

## అప్రమత్తమైన రవాణా శాఖ..

### హైదరాబాద్‌లో ప్రైవేటు బస్సుల విస్తృత తనిఖీలు



2లో

## సజ్జనార్ ఫొటోతో సైబర్ నేరగాళ్ల మోసాలు



2లో

## ఆస్ట్రేలియా పర్యటన..

### కొత్త భాగస్వామ్యాలపై నమ్మకం కుదిరింది: మంత్రి నారా లోకేశ్



ఆస్ట్రేలియాలో 7 రోజుల పర్యటనతో.. ఆంధ్రప్రదేశ్ ప్రగతి దిశగా కొత్త భాగస్వామ్యాలపై నమ్మకం కుదిరిందని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. నాలుగు నగరాల పర్యటనలో విశ్వవిద్యాలయాల సందర్శన, పారిశ్రామికవేత్తలతో భేటీలు జరిగాయని తెలిపారు. పేజి 2లో ▶

# జాయింట్ కలెక్టర్ పోస్టు రద్దు చేసిన తెలంగాణ ప్రభుత్వం



తెలంగాణలో పరిపాలనా వ్యవస్థలో మరో కీలక సంస్కరణ చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అటవీ భూములకు సంబంధించిన వివాదాలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించే దిశగా నిర్ణయాత్మక అడుగు వేసింది.

గతంలో అటవీ భూవివాదాలకు సంబందించిన వ్యవహారాల్లో జాయింట్ కలెక్టర్ బాధ్యతలు నిర్వర్తించేవారు.

అయితే ఈ వ్యవస్థలో ఆలస్యం, స్పష్టత లేమి, పరిపాలనా సమన్వయంలో సమస్యలు ఉన్నాయని ప్రభుత్వం గుర్తించింది.నిమిత్తం జాయింట్ కలెక్టర్ పోస్టును రద్దు చేసి, ఇకపై జిల్లా అదనపు కలెక్టర్లను ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లకు ఈ నూతన బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

1967 అటవీ చట్టం, 1927 నాటి చట్టాల ప్రకారం అదనపు కలెక్టర్లకు ఈ నియామకాలు చేపట్టినట్లు ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మార్పుతో పాలనలో జవాబుదారీతనం పెరిగి, అటవీ భూముల సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని భావిస్తోంది. ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లుగా అదనపు కలెక్టర్లు అటవీ భూముల హక్కులను నిర్ధారించడం, అటవీ ప్రాంతాల సరిహద్దులను గుర్తించడం వంటి కీలక విధులు నిర్వర్తిస్తారు.

భూ సర్వే, హక్కుల నిర్ధారణ, సెటిల్‌మెంట్ ప్రక్రియలను పూర్తి చేయడం వీరి బాధ్యత.ఈ కొత్త అధికారాల కింద, అటవీ భూములకు సంబంధించిన రికార్డులను సమగ్రంగా పరిశీలించడం, అవకతవకలపై విచారణ జరపడం, చట్టపరమైన ప్రకటనలు జారీ చేయడం వంటివి చేస్తారు. పేజి 2లో ▶

## పదవులు, ఫామ్‌హౌస్‌లు కాదు ఆత్మగౌరవం ముఖ్యం: మంత్రి అడ్లూరి లక్ష్మణ్



సిద్దిపేట టౌన్: పేద, బలహీన వర్గాల నుంచి ఎదిగామని.. తమకు పదవులు, ఫామ్‌హౌస్‌లు కాదు ఆత్మగౌరవం ముఖ్యమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పేజి 2లో ▶

## బాపట్ల రైల్వే స్టేషన్‌లో గంజాయి స్వాధీనం



బాపట్ల: బాపట్ల పట్టణ రైల్వే స్టేషన్‌లో 21 కేజీల గంజాయిని ఈగల్ టీమ్, ఆర్పీఎఫ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రైల్వే స్టేషన్‌లో తనిఖీలు నిర్వహించగా పూరి నుంచి తిరుపతి వెళ్తున్న రైలులో గంజాయి లభ్యమైంది. ప్రకాశ్ అనే వ్యక్తి బరంపూర్ నుంచి కేరళకు గంజాయిని తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు. క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తామని, గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.

## రాణించిన రో–కో..

### మూడో వన్డేలో టీమిండియా ఘన విజయం



2లో

## మొంథా' తుపాను భయం..

### కృష్ణా జిల్లాలో విద్యా సంస్థలకు సెలవులు



2లో

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై హైదరాబాద్ నాయకులతో కేటీఆర్ ప్రత్యేక సమావేశం




2లో

## పదేళ్లు రాష్ట్ర అభివృద్ధిని BRS పట్టించుకోలేదు : మంత్రి సీతక్క ఫైర్



పదేళ్లు తెలంగాణ రాష్టం అభివృద్ధిని పట్టించుకోని BRS ..,నేడు కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధికి ఓర్వలేక సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేస్తుందని మంత్రి సీతక్క మండిపడ్డారు. శనివారం వీకర్స్ సెక్షన్ కాలనీలో కాంగ్రెస్ నేతలు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవితో పాటు మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు విజయ, శోభారాణి, ఇందిరా, కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్..తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శనివారం ఉదయం నుంచి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు... ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..తెలంగాణ యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల తోడ్పాటు అందిస్తోందని అన్నారు..జూబ్లీ హిల్స్ నియోజకవర్గం లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని అన్నారు..జూబ్లీ హిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక సమీపిస్తున్న వేళ .. హైదరాబాద్ నగరంలోనే కాక..యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఈ ఉప ఎన్నికపై ఉత్కంఠ నెలకొని ఉంది..

## మద్యం షాపుల డ్రాకు తొలగిన అడ్డంకులు.

**మద్యం షాపుల డ్రాకు అనుమతి ఇచ్చిన హైకోర్టు. 27న మద్యం షాపుల డ్రాకు ఎక్సైజ్ శాఖ ఏర్పాట్లు. కలెక్టర్ల చేతుల మీదుగా సోమవారం ఉదయం 11 గంటలకు జరుగనున్న మద్యం షాపుల డ్రా ప్రకియ. మద్యం షాపుల డ్రాకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. హైకోర్టు ఆదేశాలతో మద్యం షాపుల డ్రాకు అడ్డంకులు తొలిగాయి.**

ఈ నెల 27న మద్యం షాపులకు డ్రా నిర్వహించడానికి ఎక్సైజ్ శాఖ అధికారులు ఏర్పాట్లను మొదలెట్టారు.

హైకోర్టు నుంచి మద్యం షాపులకు అనుమతి రావడంతో డ్రా ఏర్పాట్లను చేసుకోవాల్సిందిగా అధికారులకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్ అదేశాలిచ్చారు.

తెలంగాణలోని 2620 మద్యం షాపులకు 95,137 దరఖాస్తులు వచ్చాయి. మద్యం షాపులకు వచ్చిన దరఖాస్తులను డ్రా (లాటరీ) పద్దతిలో మద్యం షాపుల లైసన్స్‌ల ఎంపిక జరుగుతుంది.

జిల్లాల వారిగా ఈ నెల 27న ఉదయం 11 గంటలకు మద్యం షాపులకు దరఖాస్తులు దాఖలు చేసిన వారి సమక్షంలో జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా డ్రా ప్రక్రియకొనసాగుతుంది.

అదిలాబాద్‌లో 40 మద్యం షాపులకు 771 దరఖాస్తులు , కోమురమ్ భీం అసిఫాబాద్‌లో 32 షాపులకు 680, మంచిర్యాలలో 73 షాపులకు 1712, నిర్మల్‌లో 47 షాపులకు 3002, జగిత్యాలలో 71 షాపులకు 1966, కరీంనగర్‌లో 94 షాపులకు 2730, పెద్దపల్లి 77 షాపులకు 1507, రాజన్న సిరిసిల్లలో 48 షాపులకు 1381, ఖమ్మంలో 122 షాపులకు 4430, కొత్తగూడెం 88 షాపులకు 3922, జోగులాంబ గద్వాలలో 36 షాపులకు 774, మహబూబ్‌నగర్‌లో 90 షాపులకు 2487, నాగర్‌కర్నూల్‌లో 67 షాపులకు 1518, వనపర్తిలో 37 షాపులకు 757, మెదక్‌లో 49 షాపులకు 1920, సంగారెడ్డి 101 షాపులకు 4432, సిద్దిపేట్ లో 93 షాపులకు 2782, నల్లగొండ 155 షాపులకు 4906, సూర్యపేట్‌లో 99 షాపులకు 2771, యాదాద్రి భువనగిరిలో 82 షాపులకు 2776, కామారెడ్డి 49 షాపులకు 1502, నిజామాబాద్ 102 షాపులకు 2786, మల్కాజిగిరిలో 88 షాపులకు 5168, మేడ్చల్‌లో 114 షాపులకు 6063, సరూర్‌నగర్‌లో 134 షాపులకు 7845, శంషాబాద్‌లో 100 షాపులకు 8536 వికారాబాద్ 59 షాపులకు 1808, జనగామాలో 47 షాపులకు 1697, భూపాలపల్లి 60 షాపులకు 1863, మహబూబబాద్‌లో 59 షాపులకు 1800, వరంగల్ రూరల్‌లో 63షాపులకు 1958, వరంగల్ అర్బన్‌లో 65 షాపులకు 3175 దరఖాస్తులు వచ్చాయి.

## నగర పరిశుభ్రత కోసం.. 'గ్రీన్ మ్యాన్' అవతారమెత్తి..!

ఉజ్జయిని: తన నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినికి చెందిన ఓ యువకుడు తనదైన ప్రయత్నం చేస్తున్నాడు. ఆకుపచ్చ రంగు దుస్తులు, మాస్కు ధరించి.. రోజూ ఉదయం మూడు గంటల పాటు వ్యర్థాలు ఏరివేత కార్యక్రమాన్ని చేపడుతున్నాడు. గత మూడేళ్లుగా క్రమం తప్పకుండా దీన్ని కొనసాగిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో తనవంతు పాత్ర పోషిస్తున్నాడు.

ఉజ్జయినికి చెందిన 24ఏళ్ల యువకుడు, స్థానిక విక్రమ్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేస్తున్నాడు. ఉదయం ఐదు గంటలకు నిద్రలేచి, ఆరు గంటల వరకు సిద్ధమై ఓ పాలీథిన్ కవర్ పట్టుకొని ఎలక్ట్రిక్ బైక్ పై బయలుదేరుతాడు. ఆకుపచ్చ రంగు దుస్తులు, ట్రాక్‌సూట్, గ్లౌజు, బూట్లు ధరించి నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తాడు. రోడ్డు పక్కన కనిపించే ప్లాస్టిక్ బాటిళ్లు, పాలిథీన్, గ్లాస్ తదితర వ్యర్థ వస్తువులను సేకరిస్తాడు.

సాష్టాంగ ప్రణామం.. సంతాన భాగ్యం..!

పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసమే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సదరు యువకుడు పేర్కొన్నాడు. ఈ ప్రత్యేకమైన డ్రెస్ లేకుండా గతంలో ప్రయత్నించానని, అయితే, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ స్ఫూర్తితో భిన్నంగా ఆలోచించి ఈ దుస్తులు ధరించినట్లు వెల్లడించాడు. దీంతో అనేక మంది తన ఉద్దేశాన్ని అర్థం చేసుకొని ప్రోత్సహిస్తున్నారని చెప్పాడు. అయితే, తన పేరు, చిరునామా వంటి వ్యక్తిగత వివరాలు చెప్పడం ఇష్టం లేదన్న ఆయన.. ఈ కార్యక్రమం కోసమే గ్రీన్ సామ్రాట్ అని పేరు పెట్టుకున్నట్లు వివరించాడు. దీంతో ఆ యువకుడు ఎవరనే విషయం సస్పెన్స్‌గానే ఉండిపోయింది.

# మొంథా' తుపాను భయం..

మొదటి పేజీ తరువాయి

మచిలీపట్నం: ఈ నెల 27, 28, 29 తేదీల్లో కృష్ణా జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు కలెక్టర్ డీకే బాలాజీ సెలవులు ప్రకటించారు. మొంథా తుపాను కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులందరూ ఈనెల 26వ తేదీ ఆదివారం సాయంత్రంలోగా వారి ఇళ్లకు వెళ్లేలా పర్యవేక్షించాలన్నారు. ఇది క్షేత్ర స్థాయిలో సజావుగా అమలయ్యే విధంగా జిల్లా విద్యాధికారి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు

# రాణించిన రో–కో..

మొదటి పేజీ తరువాయి

సిడ్నీ వేదికగా మూడో వన్డేలో ఆస్ట్రేలియా, టీమ్ ఇండియా తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో భారతజట్టు 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన ఆసీస్ తొలుత 46.4 ఓవర్లలో 236 పరుగులకు ఆలౌటైంది. టీమ్ఇండియా ఈ లక్ష్యాన్ని 38.3 ఓవర్లలో కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది. బ్యాటింగ్‌లో భారత్‌కు శుభారంభం దక్కింది. రోహిత్ శర్మ (121లిబీ 125 బంతుల్లో, 13 ఫోర్లు, 3 సిక్స్‌లు), విరాట్ కోహ్లీ (74లిబీ 81 బంతుల్లో, 7 ఫోర్లు) అద్భుతంగా రాణించారు.తొలుత శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ మొదటి వికెట్‌కు 69 పరుగులు జత చేశారు. 24 పరుగుల వద్ద గిల్ హేజిల్‌వుడ్ బౌలింగ్‌లో అలెక్స్ క్యారీకి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన కోహ్లీ తొలి బంతికే తన పరుగుల ఖాతా తెరిచాడు. మొదటి రెండు వన్డేల్లో వరుసగా డకౌట్ అయిన కోహ్లీ ఈ మ్యాచ్‌లో మాత్రం తన రిథమ్‌లోకి వచ్చాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ స్వేచ్ఛగా పరుగులు రాబట్టారు. రో– కో ధాటికి ఆసీస్ బౌలర్లు తేలిపోయారు. వీరు మూడో వికెట్‌కు 169 బంతుల్లో 168లి పరుగులు జత చేశారు. రెండో మ్యాచ్‌లో అర్ధ శతకం చేసిన రోహిత్ ఈ వన్డేలోనూ అద్భుతంగా రాణించి, సెంచరీ (105 బంతుల్లో) చేశాడు. రోహిత్ శర్మకు ఓవరాల్‌గా ఇది 50వ సెంచరీ. వన్డేల్లో అతడికిది 33వ శతకం. ఆస్ట్రేలియాలో పర్యటిస్తూ ఆ జట్టుపై ఎక్కువ సెంచరీలు (6) చేసింది కూడా రోహిత్ శర్మనే. ఆ తర్వాతి స్థానంలో విరాట్ కోహ్లీ (5 సెంచరీలు) ఉన్నాడు.

మొదటి రెండు వన్డేల్లో విఫలమైన కోహ్లీ ఈ మ్యాచ్‌లో ఫామ్‌లోకి వచ్చాడు. 56 బంతుల్లో తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అలాగే ఓ అరుదైన రికార్డునూ సాధించాడు. విరాట్ కోహ్లీ వన్డేల్లో రెండో అత్యధిక పరుగుల వీరుడిగా నిలిచాడు. ఇంతకు ముందు మూడోస్థానంలో ఉన్న అతడు.. ఈ మ్యాచ్‌లో కుమార సంగక్కరను (14234 పరుగులు) అధిగమించాడు. కోహ్లీ కంటే ముందు 18426 పరుగులతో సచిన్ తెందూల్కర్ ఉన్నాడు.

ఆసీస్ బౌలర్లలో జోష్ హేజిల్‌వుడ్ మాత్రమే ఒక వికెట్ పడగొట్టాడు. మిగతా బౌలర్లంతా తేలిపోయారు. అంతకు ముందు ఆసీస్ బ్యాటర్లలో మ్యాట్ రెన్‌షా (56), మిచెల్ మార్ష్ (41) రాణించారు. టీమ్ఇండియా బౌలర్లలో హర్షిత్ రాణా 4, సుందర్ 2.. సిరాజ్, కుల్‌దీప్, అక్షర్, ప్రసిద్ధ్‌కృష్ణ తలో వికెట్ తీశారు.

# ఆస్ట్రేలియా పర్యటన

మొదటి పేజీ తరువాయి

క్రీడలను శక్తిమంతమైన రంగంగా అభివృద్ధి చేసే అవకాశాలు విస్తారంగా ఉన్నాయన్నారు. భారతదేశం 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు సాగుతోందని చెప్పారు. ఈ సమయంలో, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ శక్తి బలోపేతం కావడం కీలకమని పేర్కొన్నారు. ఈ పర్యటన ఫలాలు త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రయోజనకరమైన భాగస్వామ్యాలుగా మారతాయని లోకేశ్ ఆకాంక్షించారు.

## పదవులు, ఫామ్‌హౌస్‌లు కాదు ఆత్మగౌరవం ముఖ్యం: మంత్రి అడ్లూరి లక్ష్మణ్

మొదటి పేజీ తరువాయి

మంత్రివర్గ సమావేశంలో చర్చకు రాని మాటలు.. మాట్లాడినట్లుగా ఎమ్మెల్యే హరీశ్‌రావు చెప్పటం సరికాదన్నారు. తమను అవమానపరిచేవిధంగా మాట్లాడటం సమంజసం కాదని, ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. పదేళ్లలో రాష్ట్ర ప్రజలకు మీరేం చేశారో.. 20 నెలల్లో మేము ఏం చేశామో సచివాలయం దగ్గరున్న అంబేడ్కర్ విగ్రహం వద్ద చర్చకు రావాలని సవాల్ విసిరారు. సిద్దిపేటలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాన్ని శనివారం ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. తాము కాంగ్రెస్ జెండాను నమ్ముకుని పనిచేస్తున్నామని, ఏదేమైనా ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు వెళ్లాలన్నారు. తాము కూడా తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించామని, కేవలం 20 నెలల్లో భారాస నాయకులకు ఇంత ఆక్రోశం ఎందుకని ప్రశ్నించారు. వ్యక్తిగత దూషణలు కాకుండా అభివృద్ధిపై మాట్లాడాలని హితవు పలికారు. గత పదేళ్లలో రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఆక్షేపించారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చేసిన అప్పులకు ఇప్పటికీ వడ్డీ కడుతున్నామని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఏ పార్టీకి పట్టం కడతారో త్వరలోనే తెలుస్తుందన్నారు. హరీశ్‌రావు తన అనుచరులతో తిట్టించటం బాధగా ఉందని, వెంటనే ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# జాయింట్ కలెక్టర్ పోస్టు రద్దు చేసిన తెలంగాణ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

విధి నిర్వహణలో భాగంగా అటవీ ప్రాంతంలోకి ప్రవేశించే అధికారం కూడా వీరికి ఉంటుంది.ఈ మొత్తం ప్రక్రియను ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ పర్యవేక్షిస్తారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులకు సూచనలు అందాయి.అయితే, ఈ కొత్త అటవీ బాధ్యతలతో పాటు అదనపు కలెక్టర్లు తమ సాధారణ పరిపాలనా విధులను కూడా యధావిధిగా కొనసాగించాల్సి ఉంటుంది.జిల్లా కలెక్టర్‌కు సహాయకులుగా రెవెన్యూ, భూ కేటాయింపులు, పౌర సరఫరాలు, భూభారతి వంటి అంశాలను పర్యవేక్షించడంతో పాటు స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీలు, పురపాలక సంఘాల అభివృద్ధి ప్రణాళికలను కూడా వీరే చూస్తారు. పచ్చదనం, పరిశుభ్రత వంటి ప్రత్యేక కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల పర్యవేక్షణ వీరి విధుల్లో భాగంగా ఉంటాయి.

# మొంథా తుపాను హెచ్చరికలు.. అధికారులతో పవన్ టెలీకాన్ఫరెన్స్

మొదటి పేజీ తరువాయి

తుపానుపై ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు.. తీర గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తుపాను సహాయ కేంద్రాల్లో ఆహారం, ఔషధాలు, పాలు సమకూర్చుకోవాలని, రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదల, పోలీస్, అగ్నిమాపక శాఖలతోపాటు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఉప్పాడ సమీపంలో తీరం కోతకు గురయ్యే ప్రాంతంలో మత్స్యకారులను అప్రమత్తం చేయాలన్నారు. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై ఉప ముఖ్యమంత్రి ఆరా తీశారు. రిజర్వాయర్ పూర్తి సామర్థ్యానికి చేరువగా నీటి నిల్వలు పెరుగుతున్నాయని, నీటిని వదిలేటప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ తెలిపారు.

ముంపు పరిస్థితి వస్తే నీటిపారుదల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని, రైతులు, ప్రజలకి ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# ఈ దశాబ్దం మోదీదే:

మొదటి పేజీ తరువాయి

కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం సామాన్యుల సాధికారతే లక్ష్యంగా సంస్కరణలు తీసుకువస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఎన్నికల హామీ 'సూపర్ సిక్స్'ను విజయవంతంగా అమలు చేస్తోందని వెల్లడించారు. "భారత్‌లో ఎంతో ఆసక్తిని కలిగించే అంశాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధాని మోదీ 2000 సంవత్సరం నుంచి రాజకీయాల్లో ఉన్నారు. ఆయన ఎల్లప్పుడూ ఎన్నికల్లో విజయం సాధిస్తూనే ఉంటారు. గతంలో ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2014 నుంచి 11 ఏళ్లుగా ప్రధానిగా కొనసాగుతున్నారు. మరో నాలుగు సంవత్సరాలు ఆయనే ఉంటారు. ఈ దశాబ్దం మోదీ దే. అంటే ఆటోమెటిగ్గా భారతీయులదే" అని చంద్రబాబు వెల్లడించారు.

ఇటీవల కేంద్రం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలపై చంద్రబాబు మాట్లాడారు. వాటివల్ల ప్రజల సేవింగ్స్ పెరుగుతాయని తెలిపారు. ఎంఎస్ఎంఈ రంగం, ఇతర వ్యాపారవేత్తలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఏ దేశ తలసరి ఆదాయంలోనైనా ఆ దేశంలో నివసించే భారతీయులదే ఆధిపత్యం అని ప్రస్తుతం దుబాయ్ పర్యటనలో ఉన్న ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెంచేందుకు పలువురు వ్యాపారవేత్తలతో భేటీ అయ్యారు. వచ్చే నెలలో విశాఖపట్నంలో జరిగే సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లో పాల్గొనాలని ఆహ్వానించారు. వచ్చే నెలలో ఆర్సెలార్‌మిత్తల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్‌కు ఆంధ్రాలో శంకుస్థాపన జరగనున్నట్లు వెల్లడించారు.

రాష్ట్రం లో గ్రీన్ ఎనర్జీ, వ్యవసాయం, ఉద్యానరంగం, లాజిస్టిక్స్, రాజధాని నగరం అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు అపార అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 750 వరకు సేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నామంటూ రియల్ టైమ్ గవర్నెన్స్ గురించి పేర్కొన్నారు. అలాగే తెలుగు కమ్యూనిటీ గురించి మాట్లాడుతూ.. భవిష్యత్‌లో ఒకరోజు ఈ గ్రహంపై అత్యంత ప్రభావవంతమైన సమాజంగా తెలుగు కమ్యూనిటీ నిలుస్తుందని, ఆ దిశగా ప్రణాళికలు చేస్తున్నామని వెల్లడించారు. గత 15 నెలల్లో తమ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు సేకరించిందని, మరో రూ.5లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

# అప్రమత్తమైన రవాణా శాఖ..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: కర్నూలు బస్సు ప్రమాద ఘటనతో తెలంగాణ రవాణా శాఖ అప్రమత్తమైంది. ప్రైవేటు బస్సులను అధికారులు తనిఖీ చేస్తున్నారు. విజయవాడ హైవే, బెంగళూరు హైవేపై ఆర్టీఏ బృందాలు విస్తృత తనిఖీలు చేపట్టాయి. రాజేంద్రనగర్ పరిధి గగన్ పహాడ్ వద్ద సోదాలు చేశారు. ఏపీ నుంచి వస్తున్న ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేశారు. వాహనాల్లోని ఫైర్ సేఫ్టీ, మెడికల్ కిట్లను పరిశీలించారు. నిబంధనలు పాటించని 5 ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేశారు. బస్సు అద్దం పగిలినా అలాగే నడుపుతున్న ట్రావెల్స్ బస్సును సీజ్ చేశారు. జడ్చర్ల వద్ద ఈ వాహనం రోడ్డుప్రమాదానికి గురైందని ప్రయాణికులు తెలిపారు.ఎల్బీ నగర్‌లోని చింతలకుంట వద్ద ఆర్టీఏ అధికారులు తనిఖీలు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన ట్రావెల్స్ బస్సును సీజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై తిరుగుతున్న మరో 4 బస్సులపై కేసులు నమోదు చేశారు.

# సజ్జనార్ ఫొటోతో సైబర్ నేరగాళ్ల మోసాలు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఫొటోలతో నేరగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు. వాట్సప్‌లో సజ్జనార్ ఫొటో డీపీగా పెట్టుకొని సందేశాలు పంపుతున్నారు. ఈ విషయం తన దృష్టికి రావడంతో ఆయన స్పందించారు. ముఖం చూసి మోసపోవద్దంటూ జాగ్రత్తలు చెప్పారు. "వాట్సప్‌లో డీపీగా నా ఫొటోపెట్టి, తెలిసిన వాళ్లకు సందేశాలు పంపుతున్నారు. ఇవి నకిలీ ఖాతాలు, పూర్తిగా మోసపూరితమైనవి. ఇలాంటి సందేశాలకు స్పందించవద్దు. ఆ నెంబర్లను బ్లాక్ చేసి రిపోర్టు చేయండి. సైబర్ నేరగాళ్లకు మీ వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దు. డబ్బులు అడిగితే పంపొద్దు" అని సజ్జనార్ పేర్కొన్నారు. నకిలీ వాట్సప్ ఖాతాల గురించి 1930కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై హైదరాబాద్ నాయకులతో కేటీఆర్ ప్రత్యేక సమావేశం

మొదటి పేజీ తరువాయి




జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. తెలంగాణ భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నాయకులందరూ కలిసికట్టుగా పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగరంలో భారత రాష్ట్ర సమితికి (బీఆర్ఎస్) ఉన్న అపూర్వమైన బలాన్ని ఈ ఉప ఎన్నికలో చాటాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. "హైదరాబాద్ నగర ప్రజలు మన పార్టీ పట్ల అద్భుతమైన నమ్మకాన్ని చూపించి వందకు వందశాతం సీట్లను గత ఎన్నికల్లో మన పార్టీకే కట్టబెట్టారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి" అని ఆయన అన్నారు.

నగర నాయకులకు, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లకు హైదరాబాద్ సమస్యలపై అవగాహన ఉందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ నగరం కోసం గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషి, చేపట్టిన అన్ని కార్యక్రమాలను ప్రజలకు మరోసారి గుర్తు చేయాలని సూచించారు. "మన ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ నగరంలోని ప్రతి గల్లీలో రహదారుల నిర్వహణ నుంచి మొదలుకొని ఎస్ఆర్‌డీపీ ద్వారా చేపట్టిన అద్భుతమైన ఫ్లై ఓవర్ల, 20వేల లీటర్ల ఉచిత తాగు నీటి పథకం, ఆటంకాలు లేకుండా నీటి సరఫరా, అద్భుతమైన పారిశుద్ధ్య నిర్వహణ, ప్రతి ఒక్కరికి అందిన అభివృద్ధి సంక్షేమ ఫలాల వరకు అన్నింటిని ప్రజలకు వివరించాలి" అని ఆయన దిశానిర్దేశం చేశారు.

మరోవైపు, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు గుర్తు చేయాలని కేటీఆర్ సూచించారు. హైదరాబాద్ నగరంలో రోజురోజుకు దిగజారుతున్న కనీస ప్రజల అవసరాలైన పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మురికినీటి కాలువల నిర్వహణ వంటి వాటి సమస్యలను ప్రజలకు వివరించాలని కేటీఆర్ కోరారు. కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ నగర అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టి కేవలం రాజకీయాలకే పాల్పడుతుందని ఆయన విమర్శించారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ మోసాలను, 22 నెలల పాలనలో జరిగిన 'హైడ్రా విధ్వంసం'ను ఎక్కడికక్కడ వివరించాలని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చి మోసం చేసిన తీరును పార్టీ శ్రేణులు వివరించాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పార్టీ గెలిస్తే, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఏకపక్షంగా గెలుస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. "ఇప్పటికే రెండుసార్లు జీహెచ్ఎంసీ పైన గులాబీ జెండా ఎగిరింది. మూడోసారి కూడా గులాబీ జెండా ఎగరడం ఖాయం" అని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మాత్రమే కాదని, హైదరాబాద్ నగరంలో రానున్న రోజుల్లో పార్టీ మారిన ఖైరతాబాద్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యేల పైన అనర్హత వేటు కచ్చితంగా పడుతుందని, ఆ రెండు నియోజకవర్గాల్లో కూడా ఉప ఎన్నికలు తప్పవని కేటీఆర్ అన్నారు. వీటితోపాటు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక విజయం ఖాయమని, అయితే మెజార్టీ కోసం మనం మరింత కష్టపడాలని కేటీఆర్ నాయకత్వానికి సూచించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌కు ఓటు వేసేలా ప్రజలకు మన ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని కోరారు.

# ప్రభుత్వ నిషేదిత గంజాయి అక్రమ రవాణా కేసులలోని నిందితుడిపై పీడియాక్టు నమోదు

● గంజాయి కేసుల్లోని నిందితుడు శివశంకర్ రెడ్డిపై పీడియాక్ట్ నమోదు చేసిన జూలూరుపాడు పోలీసులు

**జనసముద్రం న్యూస్ అక్టోబర్:25**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడి జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులలో నిందితుడిగా ఉన్న దుగ్గెంపూడి శివశంకర్ రెడ్డి అనే వ్యక్తిపై జూలూరుపాడు పోలీసులు పీడియాక్టును నమోదు చేయడం జరిగింది.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సూచనల మేరకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ సలహాలతో జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి బూర్గంపాడు మండలం సారపాక తాళ్లగొమ్మూరుకు చెందిన నిందితుడు శివశంకర్ రెడ్డిపై పీడియాక్ట్ నమోదుకై ఉన్నతాధికారులకు తగిన పత్రాలను సమర్పించారు అక్రమార్జనే ధ్యేయంగా అలవాటుగా నిషేదిత గంజాయిని అక్రమంగా



రవాణా చేస్తున్న నిందితుడు శివశంకర్ రెడ్డిపై బూర్గంపాడు జూలూరుపాడు మరియు హైదరాబాద్ బాలనగర్ పోలీస్ స్టేషన్ల నందు కేసులు నమోదు చేయడం జరిగింది తనపై ఉన్న కేసులలో జైలుకు పోయి తిరిగి వచ్చి తీరు మార్చుకోకుండా మరలా గంజాయి రవాణాకు పాల్పడుతున్న నిందితుడిపై పీడి యాక్టును అమలు చేస్తూ 23.10.2025న పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది ఉన్నతాధికారుల నుండి పీడియాక్ట్ ఉత్తర్వుల కాపీనీ అందుకున్న జూలూరుపాడు పోలీసులు చర్లపల్లి జైలు అధికారుల సమక్షంలో నిందితుడికి అందజేశారు గంజాయిని అక్రమంగా రవాణా చేసి నిందితుడు శివశంకర్ రెడ్డి సంపాదించిన ఆస్తులను కూడా గతంలో గౌరవ కోర్టు వారి ఆదేశాలతో జూలూరుపాడు పోలీసులు జప్తు చేయడం జరిగింది గంజాయి కేసుల్లోని నిందితుడిపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు పీడియాక్ట్ ను నమోదు చేయడం జరిగిందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు ఇలాంటి నేరస్తుల వలన ఎంతో మంది యువత మత్తుకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు అందుకే గంజాయి సమూల నిర్మూలన కొరకు జిల్లా పోలీస్ శాఖ తరపున చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం అనే కార్యక్రమాన్ని చేపట్టి అక్రమ రవాణాను అరికట్టడంతో పాటు జిల్లా ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు అలవాటుగా ఇలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పాడే వ్యక్తులను గుర్తించి వారిపై కూడా పీడియాక్టులను నమోదు చేయనున్నామని తెలియజేసారు నిందితుడు శివశంకర్ రెడ్డిపై పీడి యాక్ట్ నమోదయ్యేలా కృషి చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి అలాగే సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# జిల్లా ఇంఛార్జి కలెక్టర్ కు రాజన్న ప్రసాదం అందజేసిన ఈఓ

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 25**




రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గా అదనపు భాద్యతలు స్వీకరించిన గరీమా అగ్రవాల్ ను వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి ప్రసాదం అందజేసారు శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ ను ఈఓ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు అనంతరం రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల పురోగతిని ఈఓ జిల్లా ఇంఛార్జి కలెక్టర్ కు వివరించారు.

# శనేశ్వర స్వామికి కార్తిక చవితి తిలతైలా అభిషేక పూజలు.

● శ్రీ విశ్వవసు సంవత్సరం కార్తిక మాసం శుక్లపక్షం చవితి

**జన సముద్రం న్యూస్ 25 అక్టోబర్ బిజినపల్లి**



బీజినపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులచే తిలతైలా అభిషేకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి నాగుల చవితి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలోభక్తి పూర్వకంగా స్వామివారిని కొలవడం ఎంతో విశేష ఫలితం అన్నారు.భక్తులు ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి, నవమి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామిని పూజించిన విశేష ఫలితం ఉంటుందన్నారు.ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు,అర్చనలు, గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు,కమిటీ సభ్యులు రాజేష్, ప్రభాకరచారి, పుల్లయ్య,అడ్వకేట్ వీర శేఖర్ చారి,శ్రీకాంత్ రెడ్డి,ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్

● మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జన సముద్రం న్యూస్, కోహెడ, అక్టోబర్ 25: (కోహెడ ప్రసాదరావు)**

విద్యార్థుల బంగారు భవిష్యత్తు నిమిత్తం 200 కోట్ల రూపాయలతో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థలను నెలకొల్పుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సిద్దిపేట జిల్లా సిద్దిపేట అర్బన్ మండలంలోని మిట్టపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయమును శనివారం రాష్ట్ర మంత్రివర్యులు అట్లూరి లక్ష్మణ్ కుమార్ సందర్శించారు. విద్యార్థులతో సంభాషించి గురుకులంలో వారికి కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి, వారికి అదనంగా కావలసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకుని విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం అందించిన విద్యాలయ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, పేద విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల విద్యకు అధిక ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. పేద విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రత్యక్షంగా పర్యవేక్షించేందుకు విద్యాశాఖను ముఖ్యమంత్రి వద్దనే ఉంచుకున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా రాష్ట్ర మంత్రిగా గురుకుల విద్యాసంస్థలో చదువుకుంటున్న విద్యార్థులకు అందిస్తున్న విద్యా మరియు భోజన, వసతి సౌకర్యాలను నేరుగా తెలుసుకోవడానికి వచ్చానని అన్నారు. ఈ గురుకులంలో బట్టలు ఆరవేయడానికి ప్లాట్





ఫామ్ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు అలాగే ఇతర రిపేర్ల కోసం 15 లక్షలు మొత్తం 25 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని అన్నారు. ఏ రాష్ట్రంలో కూడా చేయని విధంగా రాష్ట్రంలో ఒక్కొక్కటి 200 కోట్లతో 25 ఎకరాల సువిశాల స్థలంలో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నామని అందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య భోజన వసతి కల్పిస్తామని అన్నారు.గురుకుల విద్యాలయాల్లో చదివే విద్యార్థులు ఐఐటీ, ఐఐఎం లాంటి గొప్ప విద్యా సంస్థలలో ప్రవేశం పొందుతున్నారని అందుకు గురుకుల విద్యాసంస్థల అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. గురుకుల విద్యా సంస్థలలో బడ్జెట్ పరంగా సమస్యలు రాకుండా చూస్తామని టీచింగ్ , నాన్ స్టిచ్చింగ్ స్టాప్ సాలరీకి ఇలాంటి సమస్య రాకుండా చర్యలు చేపడతామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆలోచనలతో డైట్ ఛార్జీలు పెంచి విద్యార్థులు ఆరోగ్యంగా ఎదిగేందుకు పౌష్టికాహారంతో కూడిన మెనూ నిర్ణయించినట్లు తెలిపారు.అన్ని గురుకులాల్లో సంక్షేమ హాస్టల్లో మెనూ ఖచ్చితంగా అమలు చేసి భోజనం పరంగా విద్యార్థులు ఇబ్బంది రాకుండా అందిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లాలో చురుగ్గా పనిచేస్తూ ప్రతిరోజు గురుకులాలు , సంక్షేమ హాస్టల్లను ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రభుత్వ లక్ష్యం మేరకు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సక్రమంగా అందేలా చూస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ సమాచారం అందిస్తే వెంటనే అవసరమైన సౌకర్యాలు సమకూరుస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కే.హేమావతి మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలంటే మంచి విద్యా ముఖమని అన్నారు. ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ హాస్టల్లలో విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లా లోని అన్ని గురుకులాలను తనిఖీ తనిఖీ చేసి విద్యార్థులకు విద్య, భోజన, వసతి పరంగా ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందని, విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉన్నప్పుడే మానసికంగా దూరంగా ఉంటారని శారీరకంగా, మానసికంగా ఎదగాలంటే క్రమశిక్షణ పాటిస్తూ తప్పక వ్యాయామం చేయాలనీ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో సదానందం, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల ఆర్ సి ఓ, డిసిఓ నరసింహచారి, విద్యాలయ ప్రిన్సిపాల్ లక్ష్మాంజలి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు జుట్ బ్యాగులను పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్

**జగిత్యాల అక్టోబర్ 25 జన సముద్రం జిల్లా ప్రతినిధి**




రోటరీ క్లబ్ జగిత్యాల జిల్లా ఆద్వర్యం లో జగిత్యాల పురపాలక సంఘం పారిశుధ్య కార్మికులకు జగిత్యాలలో పలు కూడళ్లలో కార్మికులకు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,అదనపు కలెక్టర్ రాజా గౌడ్ చేతుల మీదుగా జుట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ సిరిసిల్ల శ్రీనివాస్, చారి, టీవీ సూర్యం,నాయకులు బొడ్ల జగదీష్,దుమాల రాజ్ కుమార్,కూతురు రాజేష్,హరీష్,మున్సిపల్ అధికారి మహేశ్వర్ రెడ్డి,పారిశుధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు

**జగిత్యాల అక్టోబర్ 25 జన సముద్రం జిల్లా ప్రతినిధి**



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ ఇటిక్యాల రోడ్డు లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 17 లక్షల నిధులతో మౌలిక వసతుల కల్పన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ కళాశాల విద్యార్థులు బస్సు సౌకర్యం కోసం వినతి పత్రాన్ని అందజేయగ సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ ఎ యచ్ ఖాన్,డిఈ వజిద్,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,గన్నె రాజిరెడ్డి,అచ్యుత రావు సామల వేణు,నారాయణ గౌడ్,శ్రీనివాస్,గంగారెడ్డి,శ్రీనివాస్ గౌడ్,మోర రామ్మూర్తి,ముకీద్,జిల్లా ఇంటర్ విద్యా అధికారి నారాయణ,ప్రిన్సిపాల్ రాజేష్,పట్టణ మండల నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంత్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది.

**జనసముద్రం (అక్టోబర్25)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో నాలుగు రోజుల క్రితం మస్కట్ లో మృతి చెందిన ఆకుల శ్రీకాంత్ గౌడ్ (32) కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య శనివారం తెలిపారు శ్రీకాంత్ గౌడ్ బ్రతుకుతెరువు కోసం మస్కట్ వెళ్లి జీవనోపాధి కోసం పనిచేసుకొని జీవిస్తుండగా అనారోగ్యం బారిన పడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలపడం జరిగిందన్నారు తండ్రి ఆకుల అంజాగౌడ్ తల్లి లక్ష్మి లను పరామర్శించి ప్రభుత్వపరంగా ఎన్నారై పాలసీలో ఉన్న ఆర్థిక సహాయం వచ్చేటట్టుగా ఏర్పాటు చేస్తామని అన్నారు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శ్రీకాంత్ గౌడ్ మృతదేహాన్ని రెండు రోజులలో తెప్పించి నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు ఈ విషయాన్ని సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆది



శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ పరంగా సహాయం అందేటట్లు చూస్తామని వారి కుటుంబ సభ్యులకు భరోసాని ఇచ్చారు పరామర్శించిన వారిలో సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్ జిల్లా అధ్యక్షులు లాల్ మొహమ్మద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి. డైరెక్టర్ మండే శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు బాల్ రెడ్డి పందిర్ల సుధాకర్ గౌడ్ గుడ్ల శ్రీనివాస్ ఉన్నారు

# ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బొక్క జైపాల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.25) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండల పరిధిలోని పడమటి సోమారం గ్రామంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప సన్నిదానంలో గణపతి హెూమం,అయ్యప్ప స్వామిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి ప్రత్యేక ప్రజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆల్వా మోహన్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,ఆల్వా వీరారెడ్డి. రామకృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ తలబోయిన జంగయ్య యాదవ్,మాజీ ఎంపిటిసి బొమ్మ గోని ప్రతిభ బసవయ్య గౌడ్,కుంభం భాస్కర్ గౌడ్,కిషోర్ రెడ్డి,ఎర్రబోతు భాస్కర్,వాకిటి అంజిరెడ్డి,ఎర్రబోతు ఆంజనేయులు,జమ్మిగారి జనార్ధన్,జక్కినగేష్,బానోత్ నరేందర్ నాయక్,దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కొంతం భాస్కర్ గౌడ్ అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి.

- వ్యవసాయ విస్తరణ అధికారులు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాలను సందర్శించాలి.
- జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్.



**జనసముద్రం సిరిసిల్ల అక్టోబర్ 25, 2025**
కొనుగోలు కేంద్రాలను రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని తేమ శాతం ఆధారంగా, నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాలను సందర్శించి, రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. శనివారం సిరిసిల్ల మున్సిపల్ పరిధి పెద్దూర్ లో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె క్షేత్ర స్థాయిలో సందర్శించి, కేంద్రంలో రైతుల సౌకర్యార్థం చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. 17 శాతం తేమ రాగానే ఆలస్యం చేయకుండా కొనుగోళ్ళు ప్రారంభించాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, క్షేత్ర స్థాయిలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను తప్పకుండా సందర్శించి, రైతులకు వచ్చే సందేహాలను నివృత్తి చేస్తూ, అన్ని అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. కేంద్రంలోని రిజిస్టర్ లను పరిశీలించి, వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ట్యాబ్ ఎంట్రీ లో తప్పులు దొర్లకుండా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, అధికారులు ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహిస్తే ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తవుతుందని పేర్కొన్నారు. గ్రేడ్ – ఏ రకానికి రూ. 2,389, కామన్ రకానికి రూ. 2,369 ధర ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. సన్న రకం ధాన్యం క్వింటాలుకు అదనంగా బోనస్ రూ.500 ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఆర్డీఓ లు, తహశీల్దార్లు తప్పనిసరిగా తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి, పర్యవేక్షించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు.

# మెడిసిటీ హాస్పిటల్స్ సహకారంతో హెల్త్ క్యాంప్....



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
భువనగిరి లో 18 వ వార్డు ఆర్ బి నగర్ పార్కు నందు మేడి సిటీ హాస్పిటల్ వారి సహకారంతో శివాజీ యూత్ మరియు ఆర్బి నగర్ యూత్ మరియు గోల్డెన్ యూత్ మరియు డిఎన్ఎస్ న్యూస్ ఛానల్ సౌజన్యంతో మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో అశోక్ గారు మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని పేద ప్రజలకి సేవలు అందించాలని వారికి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని కోరారు యువత ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ సమాజం పట్ల సేవాభావం కలిగి ఉండడం సమాజం పట్ల వారికి ఉన్న అంకితభావాన్ని కొనియాడారు ఈ కార్యక్రమంలో 120 కు పైగా వార్డు ప్రజలు వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సహకరించిన మెడిసిటీ హాస్పిటల్ వారి వైద్య బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శులు అచ్చయ్య గారు కొప్పుల వ్యాధి రెడ్డి మరియు సీనియర్ నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్ నల్లమాస వెంకటేష్ గౌడ్ ఆకు తోట రామకృష్ణ ఉడత భాస్కర్ ఎరుపుల శివప్రసాద్ వాస సాయి వరుస గోపి కానుకుర్తి నవీన్ గాండ్ల సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

# కళాత్మక సమరశీలి కామ్రేడ్ సత్యన్న






**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 25**
మహబూబాబాద్ జిల్లా లో కళ కళ కోసం కాదు ప్రజల కోసమే అన్నట్లుగా ఆట–పాటలనే ఆయుధంగా చేసుకొని నిరంతరం ప్రజా ఉద్యమ పంథాలో కొనసాగిన కళాత్మక సమరశీలి కామ్రేడ్ సత్యన్న. భూక్య సత్యనారాయణ అలియాస్ సత్యన్న అలియాస్ పెద్దన్నగా పేరు గడించిన సత్యన్న పేరుకు తగ్గట్టుగానే జీవితాంతం ఎత్తిన ఎర్రజెండాను దించలేదు. నమ్మిన సత్యాన్ని, సిద్ధాంతాన్ని వీడలేదు. పెద్దన్నగా పెద్దరికంతో కూడిన హుందాతనం ఆయన సొంతం. అందరి కోసం నేను అన్నట్లుగా జీవించేవారు. మే 18,1963 సంవత్సరంలో ఖమ్మం జిల్లా, తిరుమలయపాలెం మండలం, కాకరవాయి గ్రామంలో భూక్యా రాములు–తిరుపతమ్మ దంపతులకు పెద్ద కొడుకుగా జన్మించిన భూక్యా సత్యనారాయణకు ముగ్గురు తమ్ముళ్లు, ఇద్దరు చెల్లెలు ఉన్నారు. భూక్యా సత్యన్న జీవనోపాధిరీత్యా యుక్త వయసులోనే మహబూబాబాద్ కు వలస వచ్చారు. ఆ సమయంలో మహబూబాబాద్ లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకత్వంలో ఎగురుతున్న ఎర్రజెండా రెపరెపలకు ముగ్ధుడై ఎర్ర జెండా ఎత్తి పట్టి పోరాట బాట పట్టారు. మానుకోట ప్రాంతంలో కామ్రేడ్ ధర్మన్న సాహచరునిగా ప్రజా ఉద్యమంలో కొనసాగారు. ప్రజా పోరాట తత్వాన్ని అలవర్చుకున్న భూక్యా సత్యన్న తన స్వగ్రామమైన కాకరవాయి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ నిర్మించి ఎర్రజెండా ఎగురవేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఆకర్షితుడై తెలంగాణ ఉద్యమ ప్రజా కళాకారులతో జతకట్టి గొంతే ఉద్యమ పాటల పల్లకి ఎత్తుకున్నారు. ఆ క్రమంలోనే తెలంగాణ విద్యావంతుల వేదిక, తెలంగాణ జేఏసీ, తెలంగాణ ప్రజా ఫ్రంట్, తెలంగాణ జానపద కళాకారుల సంఘం, విశ్వ సమాజం తదితర ప్రజా సంఘాలలో చేరి, ప్రజా ఉద్యమకారునిగా, ప్రజా కళాకారునిగా పనిచేశారు. తెలంగాణ విద్యావంతుల వేదిక ఖమ్మం జిల్లా సాంస్కృతిక విభాగం కో కన్వీనర్ గా ఖమ్మం వరంగల్ ఉమ్మడి జిల్లాల్లో విస్తృతమైన కళా ప్రదర్శనలు ఇచ్చారు. తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వ సమాజం వ్యవస్థాపకులు ప్రముఖ న్యాయవాది రచయిత విశ్వ జంపాల సహచరత్వంలో తెలంగాణ, సామాజిక న్యాయ ప్రజా పోరాటాల్లో నిమగ్నమయ్యారు. తెలంగాణ ప్రజా కళాకారుడుగా కాలుకు గజ్జ కట్టి గోసి గొంగడేసి కైగట్టి పాట పాడుతూ తెలంగాణ ప్రజా యుద్ధనౌక గద్దరన్నను అనుకరిస్తూ ఆడుతూ పాడుతూ ప్రజలను ఆకట్టుకునేవారు. ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాలో ప్రజా యుద్ధనౌక గద్దరన్న, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క పాల్గొన్న ప్రతి కళా ప్రదర్శనలో, సమావేశాల్లో విధిగా పాల్గొనేవారు. వృత్తిరీత్యా బిల్డింగ్ నిర్మాణ పనులు, రోడ్డు నిర్మాణ కాంట్రాక్ట్ పనులు నిర్వహిస్తూ తన కుటుంబాన్ని పోషించుకునేవారు. మహబూబాబాద్ పట్టణంలో పేదల ఇళ్ల స్థలాల కోసం జరుగుతున్న అనేక పోరాటలలో సైతం పాల్గొని ప్రజా పోరాటాలకు వెన్నుదన్నుగా నిలిచారు. ప్రజా ఉద్యమ వేదికల మీద రొమ్ము విరిచి, గుండెలు బాదుకుంటూ పేదల ఆకలి కేకల బాధలను పోరాట పాటలుగా వినిపించేవారు. సత్యనారాయణకు భార్య సీతాదేవి పెద్ద కూతురు విశాల, చిన్న కూతురు విమల, కుమారుడు విక్రమ్ ఉన్నారు. మంచికి మారుపేరు, సహనశీలి, మానవత్వం, పెద్దరికం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తిగా చిరునవ్వుల పలకరింపులతో అందరి హృదయాలలో సుస్థిర స్థానం పొంది, అందరికీ ఆదర్శంగా నిలచిన కామ్రేడ్ భూక్య సత్యన్న గుండె పోటుతో తెలంగాణ బీసీ బంద్ రోజున ది.18.10.2025న అకాల మరణం చెందారు. ఎందరో కవులు కళాకారులు ఉద్యమకారుల సాన్నిహిత్యం పొంది, వారి సాహచరునిగా తన పాద ముద్రలను వదిలి వెళ్లారు. ప్రజా కళాకారునిగా, ప్రజా ఉద్యమకారునిగా కామ్రేడ్ భూక్యా సత్యనారాయణ అలియాస్ సత్యన్న అలియాస్ పెద్దన్న ఆలోచన విధానాన్ని ఆయన మహోన్నత ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు అర్పించే ఘనమైన నివాళులు.

# దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన గోలి పింగల్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.25) జనసముద్రం న్యూస్**
బీబీనగర్ పట్టణ వాస్తవ్యులు కీర్తిశేషులు పిట్టల బాలరాజు ముదిరాజ్ దశదినకర్మలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళు లర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,పాముకుంట్ల రామాంజనేయులు,ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతికి ప్రేమికుడికి దక్కిన అరుదైన గౌరవం!

- వికాస్ విద్య సంస్థల అధినేత బిక్కి వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో
- హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్నకు ఘనంగా సన్మానం......



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 25**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వికాస్ జూనియర్ మరియు పారా మెడికల్ కాలేజీ ఫ్రెషర్స్ పెర్వల్ పార్టీ సందర్భంగా ముఖ్య అతిథిగా ఇంటర్మీడియట్ జిల్లా అధికారి పాల్గొన్నారు అలాగే ఈ కార్యక్రమానికి పర్యావరణ పరిరక్షణ అంశంపై న మాట్లాడేందుకు నన్ను ఆహ్వానించారు అనంతరం హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్నను ఘనంగా సన్మానించారు.

**ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.......**
పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చెయ్యాలని విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చారు ప్రతి ఒక్క విద్యార్థి ఒక మొక్కను దత్తత తీసుకుని మొక్కలు నాటాలని అలాగే ప్లాస్టిక్ వాడకం నిషేదం లో విద్యార్థులు కీలక పాత్ర అవసరమని తెలిపారు భూగర్భ జలాలను కూడా కాపాడుకోవాలి అంటే ప్రతి ఇంటిలో రెండు ఇంకుడు గుంతల తీసుకోవాలని ఇలా చెయ్యడం వల్ల రాబోయే భావితరాల కు భూగర్భ జలాలు అడుగంటి పోకుండా పుష్కలంగా నీరు ఉంటుందని అన్నారు.విద్యార్థులు ఎక్కువగా ఆక్సిజన్ ఇచ్చే రేలా. తులసి నేరేడు. కానుగ.వేప. చింత.మొక్కలు నటీనట్లు అయితే రాబోయే రోజుల్లో ఆక్సిజన్ కొన్నుకుండే అవసరం ఉందని తెలిపారు.అనంతరం విద్యారులకు అతిథులకు మొక్కలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో పరికిపండ్ల అశోక్. జానపద కళాకారుడు నరేష్ అధ్యాపకులు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఉచ్చిత కంటి పరీక్షలు




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 25**
మహబూబాబాద్ పట్టణ పరిధిలో బాలికల జూనియర్ కళాశాలలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు శ్రీ సత్య లైన్స్ కంటి హాస్పిటల్ డాక్టర్.అరుణ మరియు ప్రిన్సిపాల్ పొక్కుల సాధానందం ఆధ్వర్యంలో ఈ కారిక్రమాన్ని నిర్వహించారు 560 మంది విద్యార్థులకు ఉచ్చిత కంటి పరీక్షలు చేయించారు ఈ కారిక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ పొక్కుల సాధనందం మాట్లాడుతూ పిల్లలు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలి పోస్టిక ఆహారం తీసుకోవాలి సర్వేంద్రయాణం నయనం ప్రధానం అని చెపుతు పోష్టికహారంలో భాగంగా ఆకు కూరలు గుడ్డు పాలు మొదలైనవి తినాలని సూచించారు అలాగే తల్లి తండ్రులు కూడా తమ పిల్లలను సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని చెప్పారు ఈ కార్యక్రమంలో. పనిన్సిపల్ పొక్కుల సాధనందం. కుమార్ శ్రీనివాస్ స్వాతి. సురేందర్. కిరణ్ కుమార్. నవీన్ కుమార్. సరిత. పర్వీన్. భార్గవి సృజన. మరియు హాస్పిటల్. లక్ష్మణ్ ఆప్తో. సుమంత్ పి ఆర్ ఓ మరియు సిబ్బంది పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన గాదె నరేందర్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.25) జనసముద్రం న్యూస్ బీబీనగర్:–**
జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో మాగంటి సునీత గోపీనాథ్ ని గెలిపించాలని బోరబండ డివిజన్లోని బూత్ నెంబర్ 330 లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి. వారితోపాటు బూత్ ఇంచార్జ్ యాదగిరి, కార్తిక్ గౌడ్, బీబీనగర్ మండల నాయకులు సంకూరి గణేష్, అల్వాల కాటమయ్య గౌడ్, సంకూరి అఖిల్,సాయి క్రృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 27న ఎ4 మద్యం దుకాణాల కేటాయింపు ,

- మంచిర్యాల జిల్లా ఆబ్కారీ, మధ్య నిషేధశాఖ అధికారి నందగోపాల్




**జన సముద్రం న్యూస్ మంచిర్యా ల జిల్లా ప్రతినిధిఅక్టోబర్ 25,**
నూతన మద్యం పాలసీ విధానం 2025- 27 లో భాగంగా ఈ నెల 27వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లాలోని నస్పూర్ మండలం శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ సమీపంలో గల పి. వి. ఆర్. గార్డెన్స్ లో ఎ4 మద్యం దుకాణాలకు కేటాయింపు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా ఆబ్కారీ, మద్య నిషేధశాఖ అధికారి నందగోపాల్, ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు/ అదికృత వ్యక్తులు సకాలంలో కార్యక్రమానికి హాజరు కావాలని తెలిపారు.

# రేషన్ డీలర్ జిల్లా అధ్యక్షుడు ఎలగల రాజయ్యను పరామర్శించిన తీన్మార్ మల్లన్న

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

యాదాద్రి భువనగిరి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎలుగల రాజయ్య మోకాలు నొప్పితో బాధపడుతు మోకాలు ఆపరేషన్ చేయించుకున్నందున , వారిని భువనగిరి లో వారి స్వగృహంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. తగు జాగ్రత్తలు తీసుకొని తొందరగా కోలుకోవాలని చెప్పారు . వీరి వెంట తెలంగాణా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకర్ జిల్లా గౌరవ అధ్యక్షులు మన్నె యాదగిరి జిల్లా ఉపాధ్యక్షులు సూర్పి వెంకటేష్ గౌడ్ జిల్లా కోశాధికారి ఉమా దర్శన్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నర్సిరెడ్డి , శ్రీను , మోత్కూర్ ఐఎంజె



పాయింట్ అధ్యక్షులు సైదులు భువనగిరి మండల అధ్యక్షులు గంగాదేవి మహేష్ తుర్కపల్లి మండల గౌరవ అధ్యక్షులు కుకునుటు నవీన్ భువనగిరి మండల ప్రధాన కార్యదర్శి కూరాకుల శ్రీనివాస్ డీలర్లు ఆకుల శ్రీనివాస్ , ఉదుత రమేష్ , గుండాల యుగేందర్ , పిట్టల అశోక్ , ఎడ్ల నారాయణరెడ్డి , మామిండ్ల కృష్ణ , భవాని రవీందర్ రెడ్డి , పాలడుగు కవిత , కందుకూరు అమర్ , వెంకట్ రెడ్డి , గడ్డమీది మురళి , ఎలుగల శివ కుమార్ , కందుల శ్రీకాంత్ , వివిధ మండల అధ్యక్షులు , మరియు రేషన్ డీలర్లు పరామర్శించిన వారిలో ఉన్నారు. అనంతరం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రావలసిన కమిషన్ బకాయిల గురించి వివరిస్తూ... , రాష్ట్ర రేషన్ డీలర్లకు గత ఆరు నెలల నుండి డీలర్లకు కేంద్ర ప్రభుత్వం నుండి రావలసి ఉన్నందున అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మాకు గతంలో మాది ఒకే దఫాలో కమిషన్ వచ్చే విధంగా , అలాగే కేంద్ర రాష్ట్రం అంటూ కమిషన్ విషయంలో డీలర్లకు చాలా జాప్యం అవుతున్నందున ఇట్టి విషయాల పైన మీరు ప్రభుత్వం దృష్టికి నేరుగా తీసుకెళ్లి , త్వరగా కమిషన్ ఇప్పించి న్యాయం చేయగలరని విజ్ఞప్తి చేశారు.

# ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.25) జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండల పరిధిలోని పడమటి సోమారం గ్రామంలోని శ్రీ లింగ బసవేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప సేవాసమితి కమిటీ హాలు హోమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ పూజ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసి సందిగారి బసవయ్య,మాజీ ప్రజా ప్రతినిధులు బొమ్మగోని ప్రతిభ బసవయ్య గౌడ్,జంగయ్య యాదవ్,గోలి నరేందర్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ ఆల్వా వీరారెడ్డి,గ్రామ పెద్దలు ఆల్వ రామకృష్ణారెడ్డి,బలరాం రావు,జిట్టా కృష్ణారెడ్డి,కుంభం భాస్కర్ గౌడ్,ధర్మకర్తలు శ్రీశైలం యాదవ్,యాదిరెడ్డి,మరియు గ్రామ ప్రముఖులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో దివంగత ఇంజనీర్ కిరీటి జయంతి వేడుకలు,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25:

జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్, దివంగత సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ బి. కిరీటి జయంతి వేడుకలను సిసిసిలో గల సాయి అనాథ వృద్ధాశ్రమంలో జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి శ్రీ సిహెచ్ చిరంజీవి , ఎస్టిపిపి జిఎం శ్రీ ఎం. నరసింహా రావు , పాల్గొని కేకు కట్ చేయడం జరిగింది. జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి. శ్రీ సిహెచ్. చిరంజీవి , మాట్లాడుతూ కిరీటి గారు భౌతికంగా మన మధ్యన లేకున్నా,



ఇలాంటి సహాయ కార్యక్రమాలలో మన వెంటే ఉంటారన్నారు. కిరీటి , జయంతి సందర్భంగా జైపూర్ సింగరేణి థర్మల్ ప్లాంటు అధికారుల సహకారంతో ఈ రోజు వృద్ధాశ్రమంలో అనాధులకు పండ్లు అలాగే చలి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని స్వెటర్లు (ఉన్ని దుస్తులు) మరియు క్యాప్ లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం అధికారులు దివంగత ఇంజనీర్ కిరీటి గారికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈడి ఎస్టిపిపి శ్రీ సిహెచ్ చిరంజీవి , జిఎం ఎస్టిపిపి శ్రీ ఎం నరసింహారావు , ఏజీఎం(పిసిఎస్) %డ% చీఫ్(ఓ%డ%ఎం) శ్రీ మదన్మోహన్ గారు, డీజీఎం(ఈ%డ%ఎం) శ్రీ డి పంతులా , డీజీఎం(ఓ%డ%ఎం) శ్రీ పి వీర బ్రహ్మం , ఎస్వోటు ఈడి శ్రీ కే వెంకయ్య , డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ రాకేశ్ , ఇంజనీర్లు శ్రీ రాకేశ్, శ్రీ ఖయ్యుం ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి లో కళాకారుల దినోత్సవం

మెట్ పల్లి అక్టోబర్ 25 జన సముద్రం న్యూస్ :



కళాకారుల దినోత్సవం సందర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో వెల్లుల్ల గ్రామానికి చెందిన కళాకారుడు ప్రస్తుత ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షులు బత్తిని రాజాగౌడ్ ను శాలువాతో సన్మానించి నా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ గౌడ్, మాట్లాడుతూ దుబాయ్ లో మా గల్ఫ్ సంస్థ కార్మిక గీత ఆలాపనలో ఆన్లైన్ పాటల పోటీలో థర్డ్ సింగర్ అవార్డ్ బత్తిని రాజాగౌడ్ కు రావడం జిల్లాకే గర్వకారణం అని అన్నారు.అలాగే గల్ఫ్ కార్మికుల సమస్యల పై గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం ల దృష్టికి తీసుకొనిపోవడం,కార్మికులకు వివిధ రకాల సేవలు రాజా గౌడ్ చేయడం జరిగింది అని అన్నారు కార్యక్రమంలో యస్ మల్లేష్, పి గంగాధరు, వి.సందీప్,రాజేష్, కె.కిరణ్ పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల చవితి పండుగ వేడుకలు నాగేంద్ర స్వామి దర్శించుకున్న వేలాది మంది మహిళలు

- ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 25

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డులో నాగేంద్ర స్వామి గుడి వద్ద వేలాది మంది మహిళలు భక్తులు పాల్గొని నాగేంద్ర స్వామిని దర్శించుకుని పుట్టలో పాలు పోసి భక్తిశ్రద్ధలతో భగవంతుని వేడుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



హాజరైన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి నాగేంద్ర స్వామి గుడి కమిటీ బాధ్యుడు నీలం శ్రీనివాస్ నువ్వు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వేలాది మంది మహిళలు పాల్గొంటున్నారని వీరందరికీ ఈ భాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ ఎంపీ బలరాం నాయక్ సహకారం అందించి గుడి అభివృద్ధికి తోడ్పడాలన్నారు గుడి ఎండోమెంట్లో ఏర్పాటు చేసేందుకు ఇక్కడున్నటువంటి అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని తెలిపారు ఈ సందర్భంగా అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో శీలం శ్రీనివాస్ విద్యాసాగర్ గుంటి శ్రీధర్ వెంకటేశ్వర్లు పెరుగు కుమార్ రేశ పల్లి నవీన్ గాదం శ్యాంప్రసాద్ యాదవ్ సరోజినీ పెరుగు మనోహర్ పల్లవి మాధవి శోభ తదితరులు మహిళలు గుడి బాధ్యులు పాల్గొన్నారు

# కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో అన్న గోవిందం

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్...



ఈరోజు శనివారంలసందర్భంగా అన్న గోవిందం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన వారు శ్రీమాన్ దాచేపల్లి రాము ధర్మపత్ని నాగమణి, శ్రీమాన్ భవిరిశెట్టి రవికుమార్ ధర్మపత్ని లక్ష్మీ అలేఖ్య, శ్రీమాన్ కోనా వెంకటరమణ ధర్మపత్ని రాజ్యలక్ష్మి, కుమార్తెలు: కృష్ణ మహిత వెంకటకృష్ణ మానస, శ్రీమాన్ బి నవీన్ కుమార్ ధర్మపత్ని ఉపేంద్ర ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు వారు.కమిటీ సభ్యులు కపిలవాయి జగన్మోహన్రావు, వెచ్చ శ్రీనివాసరావు , కొల్లా శ్రీనివాసరావు,భవిరిశెట్టి సాంబశివరావు , చలువాది చిన్న కృష్ణమూర్తి, నేరెళ్ల శ్రీనివాసరావు ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు శ్రీ స్వామివారి మంగళా శాసనములతో అష్టైశ్వర్యములు ఆయురారోగ్యములతో ఉండాలని కోరుకుంటూ కమిటీ పక్షమున ధన్యవాదములు తెలుపుచున్నాము

ఇట్లు
దేవాలయ కమిటీ వర్తక సంఘం మధిర
దేవాలయ కమిటీ
వర్తక సంఘం మధిర

# మూతబడ్డ రామచంద్రపురం, మల్లారం లిఫ్ట్ ఇరిగేషన్

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..

లిఫ్ట్ ట్రాన్సురల్లో కాపర్ ను దొంగలించిన దొంగలు.. దొంగిలించిన కాపర్ ఖరీదు 18 లక్షల 20 వేలుగా ఎస్టిమేషన్ వేసిన ఇరిగేషన్ అధికారులు.. మూతపడిన లిఫ్ట్ లతో రెండు గ్రామాల్లో పంటలు ఎండిపోతున్న వైనం.. మేమేం చేయలేమని చేతులెత్తేసిన ఇరిగేషన్ అధికారులు.. మధిర మండలం రామచంద్రాపురం మల్లారం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లో దొంగలించిన ట్రాన్సారం ఖరీదు ఈరోజు ఇరిగేషన్ అధికారులు ఎస్టిమేషన్ వేయగా దాని ఖరీదు 18 లక్షల 20వేల రూపాయలు ఈ ట్రాన్సారంలో లోపలి



భాగాలను కాపర్ దొంగిలించినారు దీనివల్ల లిఫ్ట్ ఆగిపోయి మిర్చి మొక్కజొన్న రైతులు ఇబ్బంది పడుతున్నారు. ట్రాన్సారం కొనాలంటే అన్ని లక్షల పెట్టి రైతు లు కొనేస్థితిలో లేరు విద్యుత్ అధికారులు మేము ట్రాన్సారం ఇవ్వలేము అని చెప్తున్నారు రైతులే భరించాలి అని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. ఇప్పుడు రెండు గ్రామాల రైతులు ఏం చేయాలి ఓ పక్కన పంటలు ఎండిపోతున్నాయి సంబంధిత అధికారులు చేతులెత్తేశారు వెంటనే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కలగజేసుకొని ఆ గ్రామాల రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

27

# ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు త్వరగా కోలుకోవాలని పాదయాత్ర



కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యం మెరుగుపడి,త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలో పాల్గొనాలని ఆశిస్తూ మండలంలోని సూరారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మల్లికార్జున్ శనివారం సూరారం గ్రామం నుండి దండేపల్లి మండలం గూడెం సత్యనారాయణ స్వామి దేవస్థానం వరకు పాదయాత్ర చేశారు. శనివారం కాలినడక వెళ్లి సత్యనారాయణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్షెట్టిపేట పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద కాంగ్రెస్ నాయకులు కాలినడకన వెళుతున్న మల్లికార్జున్ ను ఘనంగా స్వాగతించి, పూలమాలలు వేసి ఆయన వెంట పాదయాత్ర చేశారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యం మెరుగుపడి ప్రజాసేవ లోకి రావాలని కోరుతూ కాలి నడకన వెళుతున్న మల్లికార్జున్ ను పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బియ్యాల తిరుపతి, మాజీ సర్పంచ్ బియ్యాల సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ పెండెం రాజు, మైనారిటీ సీనియర్ నాయకులు మహ్మద్ షేక్ అలీ, కాంగ్రెస్ నాయకులు లింగంపెల్లి తిరుపతి, సురేందర్,తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని అంగన్వాడి టీచర్ ఆత్మహత్య

జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ అక్టోబర్ 25



చందుర్తి మండలం నర్సింగ్ దేవుని తండాకు చెందిన అంగన్వాడి టీచర్ గొట్టె పరిమళ ఉరివేసుకొనిలి ఆత్మహత్యకు పాల్పడింది గత 23 సంవత్సరాలుగా అంగన్వాడి టీచర్ విధులు నిర్వర్తిస్తున్న పరిమళ అనారోగ్యం ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని స్థానికులు గ్రామస్తుల చర్చించుకుంటున్నారు మృతికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది పరిమళకు భర్త నరేష్ కుమారులు శరత్ కుమార్ సుశాంత్ లు ఉన్నారు పరిమళ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి ఘటన స్థలానికి చేరుకున్న చందుర్తి పోలీసులు.

# ఘనంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు జన్మదిన వేడుకలు.

బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 26:

మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతి నిలయంలో ఘనంగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు జన్మదిన వేడుకలు కేక్ కటింగ్ కార్యక్రమం శాంతి నిలయంలో మానసిక వికలాంగుల పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. మధిర నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు 55వ పుట్టినరోజు సందర్భంగా బోనకల్ మండల పార్టీ ఆధ్వర్యంలో శాంతి నిలయంలో



ఘనంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు, అనంతరం శాంతి నిలయంలో మానసిక వికలాంగుల పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల మాజీ ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల పైన అవగాహన సదస్సు

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 26:**
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ నళిని శ్రీ అధ్యక్షతన మాదకద్రవ్యాల సేవనం – దుష్పరిణామాలు – నివారణ చర్యలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోనకల్ హాస్పిటల్ (పి హెచ్ సీ) డాక్టర్ వేముల స్రవంతి హాజరయ్యా రు. డాక్టర్ స్రవంతి విద్యాలయం ఉద్దేశించి ప్రసంగించారు. మాదకద్రవ్యాల సేవనం యువతను నిర్వీర్యం చేస్తుందని ఆరోగ్యపరంగా, ఆర్థికంగా, కుటుంబపరంగా ఎన్నో సమస్యలకు గురి చేస్తుందని తెలిపారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, వాటికి దూరంగా ఉంటూ మంచిగా చదువుకోవాలని మీ తల్లిదండ్రులకు , కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని,




ఉత్తమ విద్యార్థులు ఎదగాలని సూచించారు. స్నేహితులు ఎవరైనా ఈ మాదకద్రవ్యాలు సేవిస్తున్నారని గ్రహించినప్పుడు వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వారి ప్రవర్తనలో వచ్చే తేడాలను గమనించడం ద్వారా మాదకద్రవ్యాల సేవనం జరుగుతుందో లేదో తెలుసుకోవచ్చని తెలిపారు. మాదకద్రవ్యం సేవనానికి అలవాటు పడిన వారికి ఎడిషన్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని వారి వ్యక్తిగత విషయాలను రహస్యంగా ఉంచుతారని తెలిపారు. మాన టోల్ ఫ్రీ నెంబర 14416 మరియు ఆంటీ నార్కొటింగ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ నళిని శ్రీ మాట్లాడుతూ మాదకద్రవ్య లను సేవనం ద్వారా విద్యార్థులు జీవితాన్ని నష్టపోతారని వాటికి దూరంగా ఉంటూ ఉన్నత చదువులు చదువుకొని మీరు అనుకున్న లక్ష్యాలను అందుకోవాలని తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు స్టూడెంట్ కౌన్సిలర్ కౌన్సిలర్ జి. జోనాతాన్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి.తిరుపతి రావు, ఆంటి నార్కోటిక్ కమిటీ సభ్యులు పి. లక్ష్మి కాంతం, వి. రామా కృష్ణ, జి. ప్రియ కుమార్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ. రాజేంద్ర కుమార్, డి. పద్మావతి, యం రమేష్, యస్. రాజేంద్ర, ఎ యు యం కృష్ణ, గ్రంధా పాలకులు ఏ .మోహన్, యు డి సి మదర్ సాహెబ్, జస్వంత్, బుజ్జమ్మ , అరుణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజకీయ దురంధరుడు లింగాల కమల్ రాజ్ గారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు

**జన సముద్రం న్యూస్ మధిరప్రతినిధి//గద్దల కళ్యాణ్...**
లినిరంతరం ప్రజల కోసం శ్రమిస్తూఎటువంటి సమస్యలు ఉన్న లెక్కచేయకుండా అనునిత్యం ప్రజల్లో ఉంటూ మధిర అభివృద్ధిని కోరుకుంటూ నమ్మిన వారికి నేనున్నా అని బరోసా కల్పిస్తూ రాజకీయ ప్రయాణం చేస్తూ ప్రజల సంక్షేమం కోరుకుంటున్న రాజకీయ దురందరుడు లింగాల కమల్ రాజు కి పుట్టినరోజు శుభాకాంక్షలు. చిత్తారు నాగేశ్వరావు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మధిర.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ అక్టోబర్ 25**
కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ పొన్నం పరుశురాం గారి తండ్రి పొన్నం భూమయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు వారి వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి సింగిల్ విండో ఛైర్మన్ రామ్మోహన్ రావు మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య సీనియర్ నాయకులు రాఘవరెడ్డి చంద్రయ్య గౌడ్ వంశీకృష్ణ గోపు పర్శరాములు నాగుల రాజు శ్రీనివాస్ కొమ్ము ఎల్లయ్య గోపాల్ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



# వ్యవసాయ బావిలో పడి యువ రైతు మృతి

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ అక్టోబర్ 25**
వేములవాడ రూరల్ మండలం ఫజల్ నగర్ గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది ప్రమాదవశాత్తు తన స్వంత వ్యవసాయ బావిలో పడి కీసరి అనిల్ అనే యువ రైతు మృతి చెందాడు ఈ దుర్ఘటన శనివారం ఉదయం గ్రామస్తులు అతడి మృతదేహాన్ని బావి నుండి వెలికి తీశారు వివరాల్లోకి వెళ్తే ఫజల్ నగర్‌కు చెందిన కీసరి అనిల్ శుక్రవారం రాత్రి పొలం పనుల నిమిత్తం తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లారు ప్రమాదవశాత్తు ఆయన బావిలో



జారిపడినట్లు తెలుస్తోంది రాత్రంతా బావిలో ఉండగా శనివారం ఉదయం అనిల్ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు వెతకగా బావిలో పడి ఉన్నట్లు గుర్తించారు వెంటనే గ్రామస్తులు కలిసి మృతదేహాన్ని బయటకు తీశారు యువ రైతు అనిల్ అకాల మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి మృతుడు అనిల్‌కు భార్యతో పాటు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు భర్త మృతితో భార్య పిల్లలు గుండెలు పగిలేలా రోదించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది కుటుంబ పెద్దను కోల్పోయి అనాథలైన చిన్నారులను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన బొక్క జైపాల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.25) జనసముద్రం న్యూస్**
బీబీనగర్ మండలం కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పిట్టల అశోక్ సోదరుడు పిట్టల బాలరాజు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని,వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెంగల కిషన్ రావు,కొలను దేవేందర్ రెడ్డి.మంచాల రవి కుమార్,పంజాల సతీష్ గౌడ్,గుంటుపల్లి లక్ష్మీనారాయణ,అమృతం శివ,జక్కి నగేష్,బద్ధం శేఖర్ రెడ్డి,తలబోయిన జంగయ్య యాదవ్,బానోత్ నరేందర్ నాయక్,దొంతిరెడ్డి శ్రీనివస్ రెడ్డి,కుశంగల రాము తదితరులు పాల్గొన్నారు.



# ఐకేపీ సెంటర్లని ఓపెన్ చేసి ప్రభుత్వం వెంటనే తడిసిన ధాన్యన్ని కొనుగోలు చెయ్యాలి

- **ఎల్కతుర్తి మండలం కార్యదర్శి శనిగరపు రాజకుమార్ డిమాండ్.**

**జనసముద్రం న్యూస్ 25 అక్టోబర్ ఎల్కతుర్తి మండలం**
ఎల్కతుర్తి మండలంలో ఐకేపీ సెంటర్ లని ఇంత వరకు ప్రారంభించ కుండా ప్రజలు ఇబ్బంది పడుతున్న కూడా ఈ ప్రభుత్వం చూస్తూ నిమ్మకు నీరేత్తినట్టుగా వ్యవహరించడం పైనా సిపిఐ ఎల్కతుర్తి మండలం కార్యదర్శి శనిగరపు రాజకుమార్ ఆగ్రహం వ్యక్తం చేసారు. వరి కోతలు ప్రారంభమై నెల రోజులు అవుతున్న కూడా ఇంతవరకు ఎక్కడ కూడా ఐకేపీ సెంటర్ లని ఓపెన్ చేయకపోవడం చాలా సిగ్గు చేటు అని ఇకనైనా ఈ ప్రభుత్వం



కళ్ళు తెరచి వెంటనే ఐకేపీ ని ఓపెన్ చేయాలనీ లేకుంటే పెద్ద ఎత్తున కల్లాల దగ్గర ధర్నాలు నిర్వహిస్తామని చెప్పారు.రైతులు ఈ వర్షాలకు వడ్లని ఆరాబోయడం మళ్ళీ కుప్పలు చేయడం చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే తడిసిన ధాన్యన్ని కూడా ఎటువంటి కోతలు లేకుండా వెంటనే కొనుగోలు చేయగలరని ప్రభుత్వన్ని హెచ్చరించారు,ఆలాగే సన్న వడ్లకి బొనస్ కూడా ఇస్తామని చెప్పి ఒక్క పసలు ఇచ్చి చేతులు ఎత్తేసిందని ఈ సారి అయినా ప్రజలకు వడ్ల పైసలతో పాటు వెంటనే బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. సన్న వడ్ల కి బోనస్ పైన ప్రభుత్వం నుండి ఎటువంటి ఇన్ఫర్మేషన్ క్లారిటీ గా లేకపోవడంతో ప్రజలు వడ్లను దళారులకు అమ్మి చాలా మోస పోతున్నారని ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ నాయకులు కోరుతున్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు మర్రి విజయ్,గడ్డం రాజానర్సు మండల సమితి సభ్యులు తండా మొండయ్య, మల్లయ్య, తిరుమల పోచయ్య, కృష్ణాకర్, మోహన్ రెడ్డి, చంద్రమౌళి, స్వామి, మొగిలి తదితరులు పాల్గొన్నారు

# గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.25) జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమంలి ప్రారంభించిన ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమంలో భాగంగా ప్రతి రోజు ఉత్తరాలను పోస్ట్ కార్డు ద్వారా గురుకుల్ చరిత్రను వివరిస్తూ గురుకులు ఆస్తులను కాపాడాలి,అలాగే గురుకుల్ పాఠశాల,కళాశాల ను అభివృద్ధి చేయాలని తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రులకు,ఎమ్మెల్యే లకు అక్టోబర్ 25 నాడు 177 వ రోజున ఉత్తరాలను పోస్ట్ ద్వారా పంపించడం జరిగింది.

# గురుకుల్ పరిరక్షణలో భాగంగా ముందడుగు

- **గురుకుల పరిసర ప్రాంతాల్లో పోలీసులు గస్తీని ఏర్పాటు చేయాలి**
- **గురుకుల్ పరిసర ప్రాంతాలను స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా శుభ్రపరచాలి**
- **ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ కి,మున్సిపాలిటీ కమిషనర్ కి వినతిపత్రం అందజేత**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.25) జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ గురుకుల్ పరిరక్షణ ముందడుగు చర్యలో భాగంగా శనివారం రోజున గురుకుల్





పరిరక్షణ సమితి సమావేశమై రెండు రోజుల క్రితం రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ తో మరియు ఆర్య సమాజ్ వారితో జరిగిన సమావేశంలో పురోగతి గురించి చర్చించి గురుకుల్ కళాశాలలో విద్యార్థిని,విద్యార్థులకు మరుగుదొడ్లు లేకపోవడంతో గురుకుల్ కార్యచరణ సమితి ఆధ్వర్యంలో నిర్మించుటకు నిర్ణయించినారు.అనంతరం ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ని కలిసి గురుకుల్ పరిసర ప్రాంతాలలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పోలీసు గస్తీ నీ ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అదేవిధంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ కమిషనర్ ని కలిసి గురుకుల్ పరిసర ప్రాంతాలను పిచ్చి మొక్కలు మరియు చెత్తాచెదారం లేకుండా స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టాలని కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అధికారులు కూడా గురుకుల్ పరిరక్షణ కార్యాచరణ కమిటీ చేస్తున్న కార్యక్రమాలను వారు అభినందించారు.ఇంత మంచి కార్యక్రమం పూర్వ విద్యార్థులు మరియు గ్రామస్తులు కలిసి చేయడం చాలా సంతోషకరమైన విషయమని వారు అన్నారు.

# నెలల తరబడి నిల్వ ఉన్న నీరు

- **ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు**

కొండాయపాలెం పంచాయితీ మాసాయిపేట గ్రామంలో ప్రధాన దారిగా ఉన్న సిమెంట్ రోడ్డుపై నెలల తరబడి నీరు నిలవ ఉండడంతో ప్రజలు నడిచేందుకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అంతేకాకుండా దోమలు దోమలు ప్రబలి రోగాలకు కారణం అవుతున్నాయని గ్రామస్తులు అంటున్నారు.



అదేదారి వెంట మాసాపేట గ్రామ ప్రజలతో పాటు రెండు గ్రామాలకు చెందిన ప్రజలు కూడా నడవలసి ఉండటంతో పూర్తిస్థాయిలో అసౌకర్యానికి లోనవుతున్నామని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేకపోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నత అధికారులైన స్పందించి తమకు ఈ మురుగు నీటి నుంచి విముక్తి కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

- **మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం**

**చొప్పదండి (జనసముద్రం న్యూస్)**
మండలంలోని రుక్మాపూర్, అర్నకొండ, చొప్పదండి గ్రామాల్లో ప్రాథమిక సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను మరియు కొలిమికుంట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడంతో పాటు చొప్పదండి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు అధికారులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారు ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద చొప్పదండి మున్సిపాలిటీకి పలు అభివృద్ధి పనుల నిమిత్తం 15 కోట్ల రూపాయల నిధులు మరియు కొలిమికుంట గ్రామం నుండి మల్లన్నపల్లె మల్లన్న దేవస్థానం వరకు బిటి రోడ్డు నిర్మాణానికి 3.30 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు చొప్పదండి మండల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గారికి శాలువా కప్పి సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## నూతన సిఐ కు, మాచర్ల టౌన్ ఎస్ఐ కు అభినందనలు తెలిపిన: కుక్కమూడి ప్రసాద్, గురజాల అప్పారావు









జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 25:
ఇటీవల పల్నాడు జిల్లా మాచర్ల టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సీఐ) గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి.వెంకటరమణ ను దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం, శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శనివారం మాచర్ల పట్టణంలోని మాచర్ల టౌన్ పోలీస్ స్టేషన్ నందు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని పల్నాడు జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్, శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు ఆయనకు అందజేసిఅభినందనలు,శభాకాంక్షలుతెలియజేశారు.

అనంతరం మాచర్ల టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్సై)గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై అనంత కృష్ణ ను శాలువాలతో ఘనంగా సత్కరించి వారుఆమెకుఅభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుక్కమూడి ప్రసాద్ సిఐతో మాట్లాడుతూ ప్రధానంగా మాచర్ల పట్టణంలోని శాంతి భద్రతలు పరిరక్షణ మరియు ట్రాఫిక్ సమస్య నియంత్రణకు కృషి చేయాలని,కాలేజీలు,స్కూల్స్, హాస్టల్స్ వద్ద పోలీసువారి నిఘా ఏర్పాటు చేయించాలని,పోక్సో,మహిళాచట్టాలపై,పౌరహక్కుల పై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయించి ప్రజలను చైతన్య పరచాలని ఆయన దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వాటిపై సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

## ఒంటిమిట్ట చెరువులో శ్రమదానం- స్వచ్ఛందంగా పాల్గొన్న బిజెపి నాయకులు- రుద్రరాజు భాను ప్రకాష్ రాజు-చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షులు పాటూరు గంగిరెడ్డి





ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 25:
ఒంటిమిట్ట మండల కేంద్రంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పైనుండి వంక ద్వారా నీరు చేరింది.
ఈ సందర్భంగా చెరువు పరిసరాల్లో తూము వద్ద పేరుకుపోయినచెత్తాచెదారం,కంపచెట్లు తొలగించేందుకు శనివారం స్వచ్ఛంద శ్రామదానం నిర్వహించారు.
చెరువుపై ఆధారపడే మత్స్యకారులకు సంబంధించి ఇరిగేషన్ శాఖ అధికారులు చెరువు సంఘానికి సహకరించకపోయినా, చెరువు సంఘం అధ్యక్షుడు పాటూరు గంగిరెడ్డి ముందడుగు వేస్తూ బిజెపి మండల అధ్యక్షుడు రుద్రరాజు భాను ప్రకాష్ రాజుతో కలిసి స్థానిక ప్రజలను ప్రోత్సహించారు. అందరి సహకారంతో చెరువునుశుభ్రంచేసుకునేకార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు బాలరాజు శివరాజు, చెరువు సంఘం సభ్యులు, బిజెపి కార్యకర్తలు, స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిమ్మనపల్లి పరిసర పంచాయతీ లలో కోటి సంతకాల సేకరణ- వైస్సార్సీపీ







జనసముద్రం న్యూస్, మదనపల్లి, అక్టోబర్ 25:
కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమంలో భాగంగా మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలోశనివారంనిమ్మనపల్లెమండలంరాచవేటి వారిపల్లె,రెడ్డివారిపల్లె,బండ్లపై, కొండయ్యగారిపల్లెలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా ముందుగా రాచవేటివారిపల్లిలో స్థానికవైసిపినాయకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించి, కోటి సంతకాల ఉద్యమాన్ని ప్రారంభించారు.
అనంతరంరెడ్డివారిపల్లె,బండ్లపై,కొండయ్యగారిపల్లి లో కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమం జరిగింది. పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు, స్థానిక ప్రజలు సంతకాల ఉద్యమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ కరోన కష్టకాలంలో ప్రజలకు ఎంతో సేవ చెస్తే చంద్రబాబునాయుడు రెండు సంవత్సరాలు
హైదరాబాదులో ఉన్నాడు తప్ప ప్రజల మద్యకు రాలేదని ఎద్దేవా చేశారు. కరోన కాలంలో ప్రజల కష్టాలలో పాలుపంచుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని కితాబునిచ్చారు.
మరోవైపు జగన్మోహన్ రెడ్డి వైసిపి ప్రభుత్వంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశాడని అందులో మెడికల్ కళాశాలు ఎంతో ముఖ్యమైనవి అని అన్నారు.
అయతే జగన్మోహన్ రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని, వాటిని పిపిపి విధానంలో మార్చడం జరిగిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పైన కక్ష్యతో పేదలకు వైద్యం దూరం చేస్తున్నారని, దీనిని ప్రజలు అర్థం చేసుకుని కోటి సంతకాల ఉద్యమానికి మద్దతు ఇస్తున్నారని అన్నారు.
ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు రెడ్డి, రమణారెడ్డి, ఎంపిపి నర్సింహులు, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ రెడ్డిశేఖర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, రెడ్డి, శంకర్ రెడ్డి, అసదుల్లా, ఇమామ్ ఖాన్, హేమంత్ కుమార్, ఖాదర్ బాషా, రవితేజ, రెడెమ్మ, నరేంద్ర, రామమోహన్ రెడ్డి, రమ్య, విజయభాస్కర్ రెడ్డి, నాగరాజ్, షావల్లి తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి గ్రామంలో పత్తి పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, అక్టోబర్ 25:
పల్నాడు జిల్లాలో కురుస్తున్న వర్షాలు, రానున్న మూడు రోజుల పాటూ వర్షసూచన నేపథ్యంలో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి గ్రామంలో పత్తి పంటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.
కోత దశలో ఉన్న పంటలను కాపాడుకునే మార్గాలను రైతులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు.
గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు, ఆర్డీవో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.







## ప్రతి శనివారం మహా అన్న ప్రసాద భోజనాల పంపిణీ శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో






జనసముద్రంన్యూస్, కారంపూడి, అక్టోబర్ 25:
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని కారంపూడి పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్లో ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో దాతల సహాయంతో ఈ వారం దాతలుగా సూరే. శ్రీనివాసరావు ధర్మపత్ని నాగమణి కుమారుడు రామాంజనేయులు, తల్లం ఆద్యశ్రీ, కీర్తి శేషులు గుండా సీతారామయ్య జ్ఞాపకార్థం సహకరించిన వారు ధర్మపత్ని లక్ష్మీ కుమారి, కీర్తిశేషులు రేళ్ళ అనంతరామయ్య (మాస్టారు) జ్ఞాపకార్థం సహకరించిన వారు వారి కుమారుడు జనార్దన్ రావు, కీర్తిశేషులు వెన్నపూసల వీరయ్య జ్ఞాపకార్థం సహకరించిన వారు ధర్మపత్ని మహాలక్ష్మమ్మ దాతలు వారి కుటుంబ సభ్యులు సహకరించారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, సభ్యులు వెచ్చ వాసు, మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత, భవిరిశెట్టి సీతామహాలక్ష్మి,చింతల శారద, గుండా మహేశ్వరి, పల్లా పద్మ, చిన్ని అనంతలక్ష్మి, భవనారి అనంతలక్ష్మి, సూరే ధనలక్ష్మి, చింతా సుశీల, గుండా కమల కుమారి, చిట్టిప్రోలు గౌరీ, వూటుకూరి వెంకాయమ్మ, కొత్త హనుమాయమ్మ తదితరులు నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు

## వల్మీక వెంకటేశ్వరుని దర్శించిన ఎమ్మెల్యే సతీమణి బత్తుల శంక రవి దంపతులచే వేలాది మందికి అన్నదానం







గోకవరం, జనసముద్రం న్యూస్ అక్టోబర్ .25.
గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి వల్మీక వెంకటేశ్వరస్వామివారి ఆలయానికి శనివారం భక్తజనం పోటెత్తారు.
ఈఆలయాన్ని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణసతీమణి వెంకటలక్ష్మి, వారి కుమార్తెలు తోట ప్రత్యూష దేవి, బత్తుల వందనాంబిక, గుర్రాల వెంకటాచలం తదితరులు సందర్శించారు.
ఈసందర్భంగా స్వామివారికి పూజలు నిర్వహించి అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు.
ఈ సందర్భం గా బత్తుల వెంకటలక్ష్మి శంక రవి దంపతులు ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ధర్మకర్త పులగం కృష్ణను సత్కరించారు. కార్తీక మాసంలోని తొలి శనివారం, నాగుల చవితి కావడంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి, అదేవిధంగా సుదూర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాన్ని దర్శించి స్వామివారికి పూజలు చేశారు. ఆలయాన్ని దర్శించే భక్తులకు దాతలు శంక రామకృష్ణ సీతా మహాలక్ష్మిదంపతులకుమారుడుశంక రవిశివప్రసాద్ కాంతి దంపతుల ఆర్థిక సహకారంతో వేలాదిమంది భక్తులకు విశేష అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆలయ ధర్మకర్త పులగం కృష్ణ స్వామివారిని దర్శించిన ప్రముఖులకు స్వాగతం పలికారు.
ఆలయ పండితుల మంత్రోచ్ఛరణతో వల్మీక వెంకటేశ్వర స్వామివారి దేవాలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఆలయ ధర్మకర్త పులగం కృష్ణ భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి



దొనకొండ అక్టోబర్ 25 జనసముద్రం:
మండల కేంద్రంలో స్థానిక విరాట్ నగర్ లో శ్రీ ఆనంద ఆశ్రమంలో నాగుల చవితి సందర్భంగా శ్రీ ఆనంద ఆశ్రమంలో ఉదయం ఆరు గంటల నుండి జంట పంచ నాగేంద్ర స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకములు నిర్వహించి పసుపు కుంకుమతో ప్రత్యేక పూజలు చేసి పూలతో ప్రత్యేకంగా అలంకరించారు శ్రీ నాగేంద్ర స్వామి వారి అష్టోత్తర శతనామావళి పూజలు చేసి సజ్జల సనిమిడి నువ్వు పిండి నారికేలములు మహా నైవేద్యంగా సమర్పించి మహా మంగళహారతులు ఇచ్చారు తదనంతరం గోపూజ గో ప్రదక్షిణలు నిర్వహించారు
అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు ఉభయ దాతలు కురిచేడు వాస్తవ్యులు గోపాలుని వెంకట సుబ్బారావు పార్వతమ్మ దంపతులు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో భైరవనంద స్వామి భక్తులు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ కుటుంబానికి ఎమ్మెల్యే యార్లగడ్డ పరామర్శ







గన్నవరం:నియోజకవర్గంలోఇంచార్జ్ జనసముద్రం న్యూస్
ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నెక్కలపు శ్రీనివాసరావు కుటుంబాన్ని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పరామర్శించారు.
శనివారం మధ్యాహ్నం ఎమ్మెల్యే యార్లగడ్డ గన్నవరం గౌడ పేటలోని శ్రీనివాసరావు నివాసానికి చేరుకుని శ్రీనివాస్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.ఈసందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ సుమారు 8 సంవత్సరాల క్రితం తాను నియోజవర్గానికి వచ్చినప్పటినుండి శ్రీనివాస్ తో పరిచయం ఉందని గుర్తుచేసుకున్నారు.
ప్రజాశక్తిలో పనిచేస్తున్నప్పటికీ ఏ పార్టీకి కొమ్ము కాయకుండా వార్తలు రాసేవారని తెలిపారు.
మృతి చెందిన శ్రీనివాసరావు కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గౌడ పేటలోని స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎమ్. సురేంద్ర సోదరి ఈశ్వరవిజయలక్ష్మిఇటీవలమరణించగా సాయంత్రం శ్రీనగర్ లోని విజయలక్ష్మి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు.
గన్నవరం నియోజకవర్గ టిడిపి క్లస్టర్ కన్వీనర్ షేక్ కరీముల్లాసోదరిషేక్‌మస్తాన్‌బీ ఇటీవల మరణించగా, మస్తాన్ బీ కుటుంబ సభ్యులను యార్లగడ్డ పరామర్శించారు. తదుపరి గన్నవరం మండలం దావాజీగూడెం గ్రామానికి చేరుకున్న యార్లగడ్డ ఇటీవల మరణించిన కోనేరు కృష్ణారావు చిత్రపటానికి యార్లగడ్డ పూలమాలలు వేసి నివాళు లర్పించారు.
ఈ కార్యక్రమంలో గన్నవరం మండల టీడీపీ అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, ఎంపీటీసీ పటమట రంగారావు, వైస్ ఎంపిపి కొమ్మరాజు సుధీర్,టీడీపీ నాయకులు గొంది నరేంద్ర, ఎంపీటీసీ మద్దినేని వెంకటేశ్వరావు, నాగార్జున,రంగబాబు, కొమ్మరాజుసుధీర్,పాలడుగునాని,మన్నెంశ్రీనివాసరావు,ధర్మారావు,కారంపూడిసాంబయ్య,బస్సేనాగప్రసాద్,కొసరాజురాము,తదితరటిడిపి,జనసేననాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవారి గోశాల లో గో దత్తత, గో దానం పునః ప్రారంభం.




జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
అక్టోబర్ 25 ద్వారకాతిరుమల ప్రతినిధి.
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శేషాచల కొండపై ఉన్న గోశాల నందు ప్రస్తుతం రాష్ట్రం అంతట లంపీ స్కిన్ వ్యాధి తగ్గు ముఖం పట్టినందున నవంబర్ 1వ తేదీ నుండి శ్రీ స్వామివారి గోశాల యందు గోదానము తీసుకొనుటకు నిబంధనలు కలవు.ఆవులకు రెండు నుండి ఆరు సంవత్సరముల లోపు వయసు కలిగి ఉండవలెను. ఆవుల శరీర స్థితి స్కోరు 3,5 కలిగి ఉండాలి. మంచి ఆరోగ్యం కలిగి ఉన్న ఆవులనే తీసుకొనబడును. గోశాలకు తీసుకోవచ్చు ఆవులు వాటి దూడలకు గాలికుంటు వ్యాధి, ముద్ద శర్మ వ్యాధి, సోకినవి కాదు అని మండల పశు వైద్యాధికారి వారిచే సర్టిఫై చేయబడిన ధ్రువీకరణ పత్రము తీసుకొనవలెను. పైన నిబంధనలు ప్రకారము గోవులను తీసుకోనుబడునని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎన్ వి సత్యనారాయణ మూర్తి ప్రకటనలో తెలిపారు. భక్తులు గమనించగలరు ఆయన కోరారు.

# శ్రీ వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి విరాళం



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**అక్టోబర్ 25 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి శనివారం ఉదయంపూళ్ళ వాస్తవ్యులు సనపల రాంబాబు దంపతులు 1,11,111/-రూపాయలు ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దాతలకి దేవస్థానం ఏఈఓ నటరాజ రావు విరాళం బ్రాండు ను అందజేసి దాత కుటుంబానికి స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.

# శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 10వ రోజు అన్నదానం సందర్భంగా కీర్తిశేషులు కర్రి రామారెడ్డి జ్ఞాపకార్థం భార్య సూర్యభాస్కరం స్వాములకి అన్నదానం



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,అక్టోబర్:25**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు.10వరోజు అన్నదానం నిమిత్తం నగులచవితి సందర్భంగా కీర్తిశేషులు కర్రి రామారెడ్డి జ్ఞాపకార్థం భార్య సూర్యభాస్కరం అల్లుడు కీర్తిశేషులు తాడి సతిరెడ్డి భార్య సుబ్బలక్ష్మి మనవడు తాడి అచ్చిరెడ్డి శ్రీమతి అనూష దంపతులు ముని మనవడు జ్ఞాన్ స్వత్విక్ రెడ్డి మునిమనవరాలు ఇంద్రాణి మరియు వారి కుటుంబ సభ్యులు, స్వాములు కి అన్నదానం జరిపించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతూ ఈ రోజు అన్నదానంలో సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు.

# సీఐ హేమ సుందర్ రావు మాదకద్రవ్యాలు పైన విద్యార్థులకు అవగాహన సదస్సు రైల్వే కోడూర్ "రాయలసీమ విజ్ డమ్ అకాడమీ" నందు స్కూల్ యాజమాన్యం నిర్వహించడం




**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 25 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు పట్టణము , రంగనాయకులపేట నందు ఉన్న రాయలసీమ విజ్ డమ్ అకాడమీ నందు విద్యార్థినీ విద్యార్థులకు మాదకద్రవ్యాల పైన మరియు బాలికల చట్టాల పైన, రోడ్డు భద్రత విషయాల పైన తీసుకోవలసిన జాగ్రత్తలు పైన మన రైల్వే కోడూరు సిఐ హేమ సుందర్ రావు అవగాహన సదస్సు నిర్వహించి వాటి కి తగు చర్యలు తప్పక పాటించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రాయలసీమ అకాడమీ కరస్పాండెంట్ కె. మేడం , స్కూల్ ఇంచార్జ్ ఆర్.భరత్ కుమార్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

# సీఎం చంద్రబాబు వెల్దుర్తి వస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ కృతిక శుక్లా



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, అక్టోబర్ 25**

మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పెద్ద కుమారుడు జూలకంటి గౌతమ్ రెడ్డి - తేజస్వినిల వివాహ రిసెప్షన్ కార్యక్రమం ఈనెల 27న వెల్దుర్తిలో ఘనంగా జరగనుంది.

ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటి, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ హాజరుకానుండటంతో అధికార యంత్రాంగం ముందస్తు ఏర్పాట్లలో నిమగ్నమైంది. ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని శనివారం పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా వెల్దుర్తిని సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యంగా హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించి, భద్రతా సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. సిఎం రాక సమయంలో ఎటువంటి అంతరాయం లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆమె అధికారులను ఆదేశించారు.

# రాయచోటి మండల ప్రజలందరికీ అత్యవసర సూచన



**రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 25**

జిల్లా సర్వోన్నత అధికారి వారి ఆదేశాల మేరకు, వాతావరణ శాఖ నుండి అందిన తాజా సమాచారం ప్రకారం రాబోయే "ముంతా" తుఫాన్ ప్రభావం అన్నమయ్య జిల్లాపై తీవ్రంగా ఉండే అవకాశం ఉంది.

అక్టోబర్ 26 నుండి 29 వరకు కురిసే తీవ్ర వర్షాల కారణంగా ప్రమాదాలు సంభవించే అవకాశముంది. అందువల్ల ప్రజలందరూ క్రింది సూచనలను తప్పనిసరిగా పాటించవలసినదిగా కోరబడుతుంది:

అత్యవసర పరిస్థితులు తప్ప వర్షంలో బయటకు వెళ్లరాదు.

తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రత్యేకంగా జాగ్రత్తగా చూసుకోవాలి.

వంకలు, వాగులు, నదులు, చెరువులు, జలాశయాలు అన్ని నిండుకుండల్లా ఉన్నాయి.

సరదా కోసం నీటిలో దిగకూడదు / దింపకూడదు.

ప్రమాదం పొంచి ఉన్న ప్రదేశాల వద్ద అధికారులు రేడియం స్టిక్కర్లు, రిబ్బన్లు ఏర్పాటు చేస్తున్నారు.

తుఫాను గాలి వానలు లేదా ప్రకృతి విపత్తుల సందర్భంలో ప్రజలు ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్న ఉదాహరణకు విద్యుత్ అంతరాయం రోడ్లు దెబ్బతినడం చెట్లు లేదా విద్యుత్ వైర్లు తెగిపడిపోవడం ఇళ్లల్లోకి నీరు చేరడం పంట నష్టం ఆహార కొరత లేదా తాగునీరు తదితర సమస్యలు సంభవించినప్పుడు

ఎవరికైనా ఎక్కడైనా ప్రమాదం గమనించినచో తక్షణం కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించండి.

రాయచోటి మండలం తహసీల్దార్ కంట్రోల్ రూమ్ నంబర్: 85230781828

గ్రామాలలో కచ్చా ఇళ్లలో నివసించే వారు వర్షం పడే సమయంలో ఆ ఇళ్లలో ఉండకూడదు.

బంధువుల ఇళ్లలో లేదా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ఉండాలి.

అధికారులు "ప్రమాదం పొంచి ఉంది ు ఇల్లు ఖాళీ చేయండి" అని సూచించినపుడు వెంటనే సహకరించి ఇళ్లు ఖాళీ చేయాలి.రాబోయే నాలుగు రోజులపాటు అవసరమైన ఆహార పదార్థాలు, నీరు, దీపాలు, మందులు మొదలైనవి ముందుగానే సిద్ధం చేసుకోవాలి. ప్రజల భద్రత మా ప్రాధాన్యత.

ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండి, అధికారుల సూచనలను కచ్చితంగా పాటించగలరు

# పంట నష్టపోయిన రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకొంటుంది:అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి.

## గత నాలుగు రోజులుగా తుఫాను వలన కురుస్తున్న భారీ వర్షాలకు తడిచిన వరి దుబ్బులను పరిశీలించిన శాసనసభ్యులు నల్లమిల్లి.



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,అక్టోబర్:25**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలులో గత నాలుగు రోజులుగా తుఫాను వలన కురుస్తున్న భారీ వర్షాలకు తడిచిన వరి దుబ్బులను పరిశీలించి,పంట నష్టాన్ని పరిశీలించి నివేదికను సిద్ధం చేయాలని వ్యవసాయశాఖఅధికారులను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదేశించారు.అనంతరం శాసనసభ్యులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత మూడు,నాలుగు రోజులుగా అకాల వర్షాలు పకృతి వైపరీత్యం, తుఫాన్ సంభవించిన నేపథ్యంలో నాలుగు రోజులుగా ఎడతెరగని వానలు కురవడం జరుగుతుంది,ఆ నేపథ్యంలో వరుస తుఫాన్లు రాష్ట్రాన్ని చుట్టుముట్టిన పరిస్థితిని,బే ఆఫ్ బెంగాల్లో తుఫాను రావటం దానివల్ల రైతాంగం పంట చేతికొచ్చిన సమయంలో బిక్కవోలు మండలంలో అయితే ఒక 20 రోజుల్లో పంట చేతికి వచ్చే పరిస్థితి ఉందని,అదే విధంగా పెదపూడి మండలం కూడా 10 రోజుల్లోనే పంట చేతికొచ్చే పరిస్థితి ఉందని ఇటువంటి పరిస్థితుల్లో ఈ అకాల వర్షాల వల్ల పంట పొలాలు నేలకొరగడం జరిగిందని,ఇప్పుడు బిక్కవోలులో పరిశీలించడం జరిగిందని,నిన్నటి రోజు రైతాంగం ఇక్కడ ఉన్న స్థానిక కూటమి నాయకుల దృష్టికి తీసుకురావడం, వారు వెంటనే అధికారులు దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని,

అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారు గాని స్పందించి సర్వే చేయడం కూడా జరిగిందని,రెవిన్యూ సర్వే మండలంలో 3,690 ఎకరాలు నష్టం జరిగినట్లుగా గుర్తించారు మొత్తంగా 15 వేల ఎకరాలు పంట పొలాలు ఉంటే ఇప్పటికి 3,690 ఎకరాల రైతులు పంట నష్టం వచ్చినట్లుగా అంచనా వచ్చిందని,కానీ రైతులు ఇంకా ఎక్కువ ఉంటుందని చెబుతున్నారని.

ఈ రెండు రోజులు కూడా వీళ్ళు క్షేత్రస్థాయిలో ఉండి పరిశీలనచేసి రాబోయే మూడు రోజులు 27,28,29 తారీఖులలో కూడా పెద్ద ఎత్తున తుఫాను ఉన్నదని వాతావరణ శాఖ అప్రమత్తం చేస్తా ఉందని,అది వస్తే పకృతిని ఎదుర్కోవడం ఒక ఎత్తు అయితే పంటలకు ఏ విధమైన నష్టం జరిగిందనేది వాళ్ళని ఆదుకోవడం మరింత ప్రభుత్వ స్థాయిలో చేయవలసిన పని దానిని తప్పనిసరిగా చేయడం జరుగుతుందన్నారు.

ఇవాళ కలెక్టర్ ఉదయమే అధికారులు అందరితో సంప్రదించి జిల్లాలో ఏ పరిస్థితి ఎక్కడ ఎలా ఉందనేది కూడా సమాచారం తీసుకుని దానిపైన ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరుగుతుందని తెలియజేశారు. ఇక్కడ ఏ.డి గాని, అదే విధంగా కాకినాడ జిల్లాలో ఉన్న పెదపూడి మండలం ఉన్న రైతులకు,ఏ ఒక రైతుకి అన్యాయం జరగకుండా పూర్తి స్థాయిలో చేసి ఎంత నష్టపోతున్నారు రైతాంగం అనేది ఒక అంచనా కి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి దృష్టికీ తీసుకెళ్లి రైతుకు న్యాయం జరిగే విధంగా నష్ట పరిహారం వచ్చే విధంగా తప్పనిసరిగా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో ఇవాళ కూటమి ప్రభుత్వం ముందుండి ఇవాళ ఎటువంటి విపత్తు జరిగిన కూడా ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుంది దానికి ఉదాహరణ ఇటీవల జరిగిన కొమరిపాలెం సంఘటన అంతా చూసారు దానికి ప్రభుత్వం ఏ విధంగా స్పందించిందనేది అందురూ చూశారన్నారు, అలాగే చంద్రబాబు నాయుడు రైతు పక్షపాతి కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి తప్పనిసరిగా రైతుకున్యాయంచేసేవిధంగాచర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా రైతులందరికీ సంపూర్ణమైన హామీ ఇస్తూ, ఇవాళ ఈ మూడు రోజులు వేచి చూడాల్సిన పరిస్థితివచ్చిందని,క్షణం క్షణం భయానకవాతావరణంతో రైతులు కాలం గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందని. కూటమి ప్రభుత్వం తప్పనిసరిగా రైతులకు భరోసాగా ఉంటుందని తెలియజేశారు.

వ్యవసాయ శాఖ అధికారులకు కానీ రైతాంగానికి కానీ తెలియ చెప్పేది ఈ సంవత్సర పంటలు బ్రహ్మాండంగా వున్నాయి అనీ అటువంటి పరిస్థితుల్లో ప్రకృతి విపత్తులు సంభవించిన్నప్పుడు కానీ,దురదృష్టకరమైన సంఘటన అయినా కానీ దానిని ఎదుర్కోవడం అనేది దానికి సంబంధిత సహాయం అందించడంలో ముందుగా ఉంటాదని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల, గ్రామకూటమినాయకులు,రైతులు,అధికారులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యంపై తీవ్ర నిర్లక్ష్యం-మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ దారుణం-మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి

## పీరా రామచంద్రపురం, దుప్పలపూడిల్లో రచ్చబండ.



**జనసముద్రంన్యూస్:అక్టోబర్:25**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం పీరా రామచంద్రపురం, దుప్పలపూడి,రాష్ట్ర ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని,ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక విస్మరించిందని అనపర్తి మాజీ ఎమ్మెల్యే, వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు.రాష్ట్రం లో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ పీరా రామచంద్రపురం, దుప్పలపూడి గ్రామాల్లో గురువారం రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలు నిర్వహించారు,ఈ సందర్భంగా దుప్పలపూడిలో ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ, 108, 104 వంటి పథకాలను ప్రవేశపెట్టారన్నారు,ఆయన తనయుడు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వాటిని బలోపేతం చేయడంతో పాటు ఏకకాలంలో 17 మెడికల్ కళాశాలలను తీసుకువచ్చారని. వాటిలో ఐదింటిని ప్రారంభించారని. కానీ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేసేందుకు చంద్రబాబు తీసుకున్న నిర్ణయం దారుణమని,దీని వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య అందకుండా పోతుంది,కూటమి ప్రభుత్వ ఒంటెద్దు పోకడలకు విసిగిపోయిన ప్రజలు ఎక్కడ రచ్చబండ పెట్టినా తండోపతండాలుగా తరలివస్తున్నార న్నారు. పీరా రామచంద్రపురంలో హోరున కురుస్తున్న వానను సైతం లెక్కచేయక భారీగా తరలి వచ్చిన జనమే అందుకు సాక్ష్యమన్నారు. కార్యక్రమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ చేపట్టారు.అనంతరం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా తమలంపూడి సత్యనారాయణరెడ్డిని ఎంపిక చేశారు.ప్రశాంతంగా ఉండే దుప్పలపూడి గ్రామాన్ని కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత గంజాయి,మద్యం,అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చేశారని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. దుప్పలపూడిలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో మెడికల్ కళాశాలల ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. కళాశాలలతో పాటూ కూటమి రాబంధుల నుంచి రాష్ట్రాన్ని కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సబ్బెళ్ళ కృష్ణారెడ్డి (అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి),సత్తి రామకృష్ణారెడ్డి(రాంబాబు )(అనపర్తి మండల వైయస్ఆర్‌సీపీ కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్),కర్రి సత్రెడ్డి (కొప్పవరం మాజీ ఎంపీటీసీ), సత్తి సూరారెడ్డి (పొలమూరు ఉప సర్పంచ్),వల్లభశెట్టి రామ సతీష్ (దుప్పలపూడి సర్పంచ్ & జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు), బుజ్జి (వైయస్సార్సీపి నాయకుడు మహేంద్రవాడ), తమలంపూడి సత్యనారాయణ రెడ్డి (గ్రామ కన్వీనర్), కోణాల వెంకట సాయి రామారెడ్డి (రైతు విభాగం సెక్రెటరీ), పులపకూరి గంగరాజు (మాజీ సర్పంచ్ & అనపర్తి మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు), పడాల శ్రీనివాస్ రెడ్డి (జగన్) (మండల పార్టీ సెక్రెటరీ), నల్లమిల్లి వెంకట రెడ్డి (బూత్ కన్వీనర్), చిర్ల బస్వి రెడ్డి (బూత్ కన్వీనర్), నల్లమిల్లి వెంకటరెడ్డి, బత్తిన పెద్దబ్బాయి, సిద్ధబత్తుల బాపూజీ వల్లభశెట్టి రామ సతీష్ ( జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు),వాడ్రేవుశ్రీ చంద్రశేఖర్ (గ్రామ కన్వీనర్), కొండ సత్తిబాబు (ఎంపీటీసీ), చిత్సరపు బాపిరాజు (మాజీ ఎంపీటీసీ),వల్లభ శెట్టి శ్రీను,ఓగి రెడ్డి సుబ్బారెడ్డి,నాగరపుశేషరావు,ఉండ్రాజపువెంకట్రావు, పంచికట్ల నూకరాజు,సత్తి సతీష్ రెడ్డి తదితర వైయస్ఆర్‌సీపీ నాయకులు శ్రేణులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో రైతుకు భరోసా ఉండేది – మాజీ ఎమ్మెల్యేడాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి

## భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలి

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,అక్టోబర్:25**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలుమండలంబలభద్రపురం,వైసీపీప్రభుత్వంలో రైతుకు సంపూర్ణ భరోసా ఉండేది, అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో రైతులకు ఆ భరోసా కరువైందని అన్నారు.శనివారం బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మునిగిపోయిన పంట పొలాలను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని. రైతులు తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంటున్నారాని, మరోవైపు ప్రభుత్వం తుఫాను హెచ్చరికలు జారీ చేసింది. ఈ పరిస్థితుల్లో రైతాంగం మరింత కష్టాల్లో పడే ప్రమాదం ఉందిఅని అన్నారు.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచారని,ఇన్‌పుట్ సబ్సిడీలు, ఉచిత క్రాప్ ఇన్సూరెన్స్, ఆర్‌బీకే ల ద్వారా రైతులకు అండగా నిలిచారాని. అదే విధంగా ప్రస్తుతం కూడా ఈ వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణం గుర్తించి, తగిన సాయాన్ని అందించాలి," అని కోరారు.ఈ కార్యక్రమంలో సబ్బెళ్ళ సుజాత వీర్రాఘవరెడ్డి (ఎంపీటీసీ), నల్లమిల్లి వెంకట రెడ్డి (బుల్ రాజు గారి వెంకటరెడ్డి), అంబటి సుబ్బారెడ్డి, కర్రి సీతా రామరెడ్డి, కర్రి అచ్చిరెడ్డి (4 వార్డ్ నెంబర్), కర్రి దుర్గారెడ్డి, డోకుబుర్ర సత్యానందం బృందం తదితర వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం,అక్టోబర్ 26.2025

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దుర్గారావు, టీడీపీ నాయకులు,కార్యకర్తలు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 25:** గుంటూరులోని శ్రీకన్వెన్షన్ హాల్ నందు అంగరంగ వైభవంగా జరుగుతున్న పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పెద్ద కుమారుడి వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులైన జూలకంటి గౌతమ్ రెడ్డి, తేజస్విని రెడ్డి లను ఆశీర్వదించటం జరిగింది. ఆశీర్వదించిన వారిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్, మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, ఎస్టీసెల్అధ్యక్షులువజ్రం నాయక్ పలవురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఎమ్మెల్యే బ్రహ్మనందరెడ్డి కుమారుని వివాహానికి హాజరైన పట్లవీడు గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, అక్టోబర్ 25:** మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పెద్ద కుమారుడు జూలకంటి గౌతమ్ రెడ్డి వివాహ కార్యక్రమం గుంటూరు పట్టణంలో జరుగుతున్న సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం పట్లవీడు గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు .



## నామవరంలో న్యాయ అవగాహనకార్యక్రమమును చట్టాలపై అవగాహనను కల్పించిన మెజిస్ట్రేట్




**జనసముద్రం న్యూస్,చింతలపూడి ప్రతినిధి అక్టోబర్ 25:** చింతలపూడిలో న్యాయ అవగాహన కార్యక్రమంను నామవరం గ్రామస్థులకు చట్టాలపై అవగాహనను కల్పించిన చింతలపూడి కోర్టు మెజిస్ట్రేట్ మధు బాబు న్యాయ వాదులు, ఇన్స్పెక్టర్ శ్రీ క్రాంతి కుమార్ మరియు ఎస్ఐ సతీష్ కుమార్ చింతలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని నామవరం గ్రామంలో, స్థానిక ప్రజలకు చట్టాలపై మరియు న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి చింతలపూడి కోర్టు మెజిస్ట్రేట్ మధు బాబు. న్యాయవాదులు, సి ఐ క్రాంతి కుమార్ , మరియు ఎస్ఐ సతీష్ కుమార్ హాజరయ్యారు.న్యాయ అవగాహన కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలు ఈ సదస్సులో న్యాయమూర్తి మరియు న్యాయవాదులు కింది అంశాలపై గ్రామస్థులకు సులభమైన భాషలో వివరణ ఇచ్చారు.చట్టాలపై ప్రాథమిక అవగాహన సాధారణ ప్రజలు తెలుసుకోవాల్సిన ప్రాథమిక చట్టాలు, ముఖ్యంగా భూ వివాదాలు, కుటుంబ తగాదాలు మరియు ఆస్తి పంపకాలకు సంబంధించిన చట్టాలపై వివరణ ఇచ్చారు.

## బర్నేపల్లి వీరమల్లు భౌతిక కాయానికి నివాళులు అర్పించిన సుగవాసి ప్రసాద్ బాబు





**రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 25** శనివారంరోజు రాయచోటి నియోజకవర్గం సంబేపల్లె మండలం నారాయణరెడ్డిగారిపల్లె గ్రామం మద్దిరాలవాండ్లపల్లెలో బోటేక్ ఆనంద్ తండ్రి బర్నేపల్లి వీరమల్లు మరణించిన విషయం తెలిసి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు వారి స్వగృహానికి వెళ్లి భౌతిక కాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు




## రాయలసీమకు నీటి కరువు - నేతలకు నీతి కరువు



**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 25 జనసముద్రం న్యూస్**
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో నాలుగు పర్యాయాలు శాసనసభకు ఎన్నికైన ఈ ప్రాంత మాజీ శాసనసభ్యులు సొంత ఊరికి బ్రిడ్జి నిర్మించుట కోసం సంవత్సరాలుగా ఎదురు చూడాల్సిన దుస్థితి ఆ గ్రామాల ప్రజలది..

రైల్వే కోడూరు మండలంలోని రెడ్డివారి పల్లి పంచాయతీ చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లాలంటే చాలా దుర్భరమైన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ వర్షాకాలంలో పాలకుల నిర్లక్ష్యంతో అధికారుల అలసత్వంతోవర్షంవచ్చిందంటే చాలు తాత్కాలికమైన మట్టి రోడ్డు కొట్టుకుపోవాల్సిందే, నిర్మాణ దశలో ఉన్నటువంటి బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతుండడంతో మూడు కిలోమీటర్లు దూరం ప్రయాణించి సొంతగూటికి చేరుకోవలసిన దుస్థితి ఆప్రాంత ప్రజలది .కనుక నిర్మాణ దశలో ఉన్నటువంటి బ్రిడ్జిని యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తిచేసి ప్రజలకు మెరుగైన రాకపోకలను అందుబాటులోకి తీసుకురావాలని రైల్వే కోడూరు మండల భారతీయ జనతా పార్టీ అధికారులకు, కాంట్రాక్టర్లకు విజ్ఞప్తి చేస్తుంది.

ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు మండల అధ్యక్షులు సాయం శ్రీధర్, రాష్ట్ర కిసాన్ మోర్చా మాజీ కన్వీనర్ తోట శ్రీనివాసులు మరియు కిసాన్ మోర్చా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ వర్మ మరియు వీహెచ్ పి దరిశ వెంకటరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కుప్పాల కిరణ్మరియుమండల ఆఫీస్ సెక్రటరీ అందరివాడు సుబ్బారావు మరియు మహిళా నాయకురాలు శ్రీమతికుప్పాలజ్యోతిమరియు ఇతరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ క్షేత్రంను సందర్శన :- చీఫ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ ఆఫీసర్.

**కుందుర్పి, అక్టోబర్, 25, జనసముద్రం న్యూస్ :** ప్రకృతి వ్యవసాయ విధానములు రైతన్నలు ఘనజీవార్ధం వాడి పంట సాగు చేసినట్లయితే రెట్టింపు స్థాయిలో దిగడలు వస్తాయని అధికారులు రైతులకు తెలిపారు. కళ్యాణదుర్గం డివిజన్ పరిధిలో కుందుర్పి మండలం వెంకటంపల్లి గ్రామంలో శివరామరెడ్డి, హనుమంత్ రాయుడు మల్బరీ 2 ఎకరాల్లో వేసిన ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలును ప్రిమాన్ డ్రై సోయింగ్ ను శనివారం చీఫ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ ఆఫీసర్, లక్ష్మి నాయక్ , సందర్శించి, పరిశీలించారు.

ఈ సందర్భంగా చీఫ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ లక్ష్మనాయక్ఈపద్ధతిగురించిరైతులుకుతెలియజేసినారు,మల్బరీ లో అనుములు, కంది,సజ్జ, గోరుచిక్కుడు ,అలసంద పై విత్తనాలతో పాటు 20 రకాలు బయోడైవర్సిటీ విత్తనాలను వెయ్యడం వల్ల మల్బరీ ప్రధాన పంట కావాల్సిన పోషకాలని చెప్పారు. వీటి ద్వారా పోషకాలు రావడంతో పాటు ఆకులు వెడల్పు రావడం, కోమ్మలు ఎక్కువగా రావడం వల్ల ఎక్కువ లెయర్స్ పెంపకం మరియు మాములు పద్దతి లో అయితే ఆరు మల్బరీ పంటలు





ఇదే విధానాన్ని పాటించినట్లయితే తొమ్మిది మల్బరీ పంటలు తీసుకోవచ్చు అని వివరించారు. అలాగే ఈ విధానం వల్ల నేలల్లో సాంద్రతతో ఉండడం వల్ల కలుపు నివారణ, భూమి గుల్లబారడం, అకాల వర్షాలకు నేల పైపొర కోల్పోకుండా ఉండడం , నీటిని వడిసి పట్టడం జరుగుతుందని తెలిపారు. జీవవైవిధ్యం పెరుగుతుంది, బహు పంటల వల్ల కలుపు శాతం తగ్గుతుంది, నేల్ల గుల్ల బారి వానపాములు వృద్ధి చెందుతాయి.ఫలితంగా 25 రోజులనుండిఆకుకూరలుమనకు లభ్యం అవుతాయి. కొన్నిరకాల పంటల నుండి ఆదాయం తీసుకోవచ్చు, రైతుల తో ఆయన ముఖాముఖి మాట్లాడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ విధానంలో ఘన జీవామృతం వాడి సాగు చేసినట్లు అయితే రెట్టింపు దిగుబడులు వస్తాయని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్, నవీన్, స్టేట్ సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ , డాక్టర్ నరేంద్ర,మాస్టర్ట్రైనీ ,శివ శంకర్ ,మండల ఇంచార్జీ రమేష్, యన్ ఎఫ్ ఐ, ఖదీర్ ఖాన్, దీపికా,రోజా, యూనిట్ ఇంచార్జ్ ,రామచంద్ర, పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం ఆవిష్కరణ



**గోకవరం: జనసముద్రం న్యూస్ అక్టోబర్25:** వైయస్సార్కాంగ్రెస్పార్టీఅధినేతమాజీముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మెడికల్ కాలేజీలు ను కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రవేటికరణను వ్యతిరేకిస్తూ మండల కేంద్రమైన గోకవరం వైసీపీ నాయకులు దాసరి చినబాబు గారి ఇంటివద్ద గోకవరం మండలం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాటి రాంబాబు గారి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం కార్యక్రమానికి మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజా ఉద్యమం పోస్టర్ ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా పలువురు వైస్సార్ సీపీ నాయకులు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలును ప్రవేటికరణ చేసి పేదలకువిద్య,వైద్యందూరంచెయ్యాలని చూస్తున్నారని అన్నారు.

ఫీజులు చెల్లించలేని పేద విద్యార్థులు, వారి ప్రతిభ ఆధారంగానైపుణ్యంతోవైద్య విద్యను అభ్యశించడానికి ఎంతో ఇష్టంగా ఉన్నారన్నారు.ప్రభుత్వం చేసే ఈ ప్రవేటికరణ వలన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కేవలం చంద్రబాబు నాయుడు గారి బినామిలు కు ఈ మెడికల్ కాలేజీలుకు అప్పచెప్పి వారి ద్వారా వైద్య విద్యను వ్యాపారం గా మలుచుకోవాలని దూరదృష్టితో ముందుకు వెళుతున్నారని తెలిపారు. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ముందుకు రావాలని ఈ ప్రవేటికరణను ఆపాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్సార్ సీపీ రైతు విభాగం జాయింట్ సెక్రటరీ దాసరి చినబాబు,రాష్ట్ర వైస్సార్ సీపీ ఎస్సి సెల్ పాధికార ప్రతినిధి గుల్లా ఏడుకొండలు, రాష్ట్ర వైస్సార్ సీపీ ఎస్సి సెల్ సెక్రటరీ తోలేటి రాంప్రసాద్,జిల్లా ఎస్సార్సీ సీపీ టి.యూ.సి. ఉపాధ్యక్షుడు నరాలశెట్టి నరసయ్య, జిల్లా వైస్సార్ సీపీ సెక్రటరీ మడికి మైనరబాబు,జిల్లా వైస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెక్రటరీ అంబటి అబ్రహం, గోకవరం మండల ఎస్సి సెల్ అధ్యక్షులు బిజ్జి రాజు, గోకవరం టౌన్ అధ్యక్షు బాడితబోయిన చినబాబు, టౌన్ ఎస్సి సెల్ అధ్యక్షులు,మచ్చ మురళి,గోకవరం మండలవిద్యార్థి విభాగం అధ్యక్షులు అరుణ్ కుమార్,నండూరి బిజ్జి, గునీపే ఏడుకొండలు, బొడ్డపాటి వీర చంద్రం,రాయి జోగరావు, దివానం, అరసాలమోహన్రావు,కెఅర్జునరావు,బిజ్జిచినఅబ్బులు ,టి నాగేంద్రడు, దాసరి నాగవిష్ణు, తుమ్మల రామారావు పాల్గొన్నారు

## ఖాకీ దుస్తుల్లో కదిలిన మానవత్వం: ప్రాణ దాతలుగా మారిన అన్నమయ్య పోలీసులు!

**- 'ఆరోగ్యమే మహాభాగ్యం' అంటూ పోలీసు కుటుంబాలకు మెగా వైద్య శిబిరం.**
**- కార్యక్రమాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్**

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 25 జనసముద్రం న్యూస్**
అన్నమయ్య జిల్లా రాయచోటిలో పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణలో ఒక పండుగ వాతావరణం నెలకొంది. విధులు, నిబంధనలు దాటి... అక్కడి పోలీసులు మానవతా దృక్పథాన్ని ప్రదర్శించారు. సమాజ రక్షణలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ నెల 21 నుండి 31 వరకు జరుగుతున్న సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శనివారం అన్నమయ్య జిల్లా పోలీసులు ఒక అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అదే – రక్తదాన శిబిరం, ఉచిత మెగా వైద్య శిబిరం! 'రక్తదానం చేయండి–ప్రాణ దాతలు కండి' అనే ఎస్పీ పిలుపుతో, ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్కునుబిల్లిఐపీఎస్ఈశిబిరాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "రక్తదానం అనేది ప్రాణ దానం చేసినట్లే. రోడ్డు ప్రమాదాలు, ప్రసవాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో రక్తం లేక ఎంతో మంది ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్నారు. వారి అవసరాలు తీర్చడానికే ఈ సంకల్పం," అని ప్రకటించారు.

ఈ పిలుపుతో స్ఫూర్తి పొందిన ఏకంగా 100 మందికి పైగా జిల్లా పోలీసులు స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు వచ్చారు. జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారితో పాటు, రాజంపేట ఏఎస్పీ శ్రీ మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపీఎస్ గారు, మదనపల్లి డిఎస్పీ యస్ మహేంద్ర , ఏఆర్ డీఎస్పీ యం. శ్రీనివాసులు సహా పలువురు పోలీసు అధికారులు రక్తదానం చేసి సిబ్బందికి ఆదర్శంగా నిలిచారు. రక్తదానంచేసినప్రతి పోలీసునూ ఎస్పీ అభినందించి,పండ్లు,జ్యూస్ బాటిళ్లను అందజేయడం విశేషం "పోలీసు సిబ్బంది, వారి కుటుంబాలు ఆరోగ్యంగాఉంటేనే,వారు శాంతి భద్రతలను మరింత సమర్థంగా కాపాడగలుగుతారు," అనే ఉద్దేశ్యంతో జిల్లా ఆసుపత్రుల ముఖ్య డాక్టర్ల సహకారంతో ఉచిత




మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సాధారణ బీపీ, షుగర్ పరీక్షలతో పాటు, అత్యంత ముఖ్యమైన దర్మటాలజిస్ట్, డెంటల్, గైనకాలజిస్టు, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, ఫిజీషియన్, ఆప్తమాలజిస్ట్ వంటి నిపుణులతో వైద్య పరీక్షలు చేయించారు. కుటుంబ సభ్యులు ఎంతో సంతోషంగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు.జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఈ మానవీయ సేవలో పాలుపంచుకున్న రాయచోటి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ , సివిస్ ఆర్ఎంఓ డాక్టర్ కిరణ్ కుమార్ , ప్రభుత్వ వైద్యులు నవీన్ కుమార్, శైలేష్, మహేశ్వర రాజు, రామరాజు, నాగరాజు, మస్తాన్ రావు, ప్రశాంతి మరియు వైద్య సిబ్బందికి ఎస్పీ గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంలో అదనపు ఎస్పీ (పరిపాలన) యం. వెంకటాద్రి గారు, ఇతర సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, హొంగార్డు సిబ్బంది మరియు వారి కుటుంబాలు పాలుపంచుకున్నారు.

# హసనాపురం పెద్ద చెరువుకు వెలిగల్లు నీరు మళ్లించి.

## మాట నిలబెట్టుకున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



జనసముద్రం న్యూస్ అక్టోబర్ 25

రామాపురం మండలం హసనాపురం పంచాయతీ లోని పెద్ద చెరువుకు వెల్లుగల్లు ప్రాజెక్టు నీరు మళ్లీంచాలని అధికారులకు రాష్ట్ర రవాణా యువ జన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాలు ఇవ్వడంతో గత మూడు రోజుల నుంచి కాలువల ద్వారా హసనాపురం పెద్ద చెరువుకు నీరు మళ్లించడంతో మూడు రోజులుగా కాలవ నుంచి నీరుపారి శుక్రవారం పప్పి రెడ్డి హరినాద్ రెడ్డి ఆధ్వర్యంలో అసలాపురం చెరువులోకి నీరు చేరడం తో ఆయకట్టు దారులు గ్రామస్తులు,ఆనందం వెలుగులు నీరుకు జల హారతి ఇచ్చారు. ఎన్నికల సమయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనను ఎమ్మెల్యేగా గెలిపించిన వెంటనే హసనాపురం పెద్ద చెరువుకు వెలిగల్లు ప్రాజెక్టు నీరు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది . ఇచ్చిన హామీలో భాగంగా శుక్రవారం వెలిగల్లు నీళ్ల చెరువుకు చేరడంతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట నిలబెట్టుకున్నారని హసనాపురం, రామాపురం మండల వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వెలిగల్లు నీరు గతంలో ఎప్పుడూ కూడా వైసీపీ వారి సొంత చెరువులకు మాత్రమే వదులుకునేవారు వేరే చెరువులకు వదిలిన దాఖలా వైసిపి వాళ్లకు లేదు ఆ నీళ్లచూసి ఓర్వలేక అది మనమే వదులుతున్నామని కొంతమంది దృశప్రచారం చేసుకుంటున్నారు కానీప్రజలు వాటిని నమ్మపరిస్తులోలేరు హసనాపురం గ్రామ ప్రజలు ఆనందంతో గౌరవనీయులైన మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి పాలాఅభిషకం చేసి కృతజ్ఞతలు తెలుపుతున్నారు ఈ సమావేశంలో హసనాపురం చెరువు ప్రెసిడెంట్ నరసింహారెడ్డి ,వైస్ ప్రెసిడెంట్ బుడనేసాబ్ , నాయకులు పప్పిరెడ్డి హరినాధ రెడ్డి,అల్లాబకాష్, పరమేశ్వర్ రెడ్డి,నిజాం, నయాబ్,రామాంజులురెడ్డి, గంగాధరరెడ్డి,వెంకటరామిరెడ్డి,బసిరెడ్డి,సుబ్బారెడ్డి,వీర ,చిన్నారామయ,చౌడయా,గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమానికి పాల్గొని చెరువులో హారతి పట్టి కృతజ్ఞతలు తెలుపుకున్నారు

# మానవత నైతిక సహకారం



రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 25

ఆత్మీయసహకార కమిటీ చైర్మన్ చింతంరెడ్డి ంవెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు మానవత డైరెక్టర్సాదు తాతిరెడ్డి ఆపరేషన్ చేయించుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు అని తెలిసి మానవతా కుటుంబ సభ్యులు వారి ఇంటికి వెళ్లి యోగక్షేమలు అడిగి తెలుసుకున్నారు

ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు యర్రపురెడ్డి బ్రహ్మానందరెడ్డి చైర్మన్ అరమాటి శివగంగిరెడ్డి అధ్యక్షులు అంకం జయచంద్రారెడ్డి మాజీ అధ్యక్షులు గాండ్లపెంట ఖాదరబాషా భోజనపు శివరామకృష్ణ కేతంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి మేకల శివారెడ్డి మురికినాటి వెంకట్రామిరెడ్డి మరియు మానవత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# నేటి నుండి భారీ వర్షాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## సబ్ కలెక్టర్ హెచ్. ఎస్. భావన ,ప్రజలకు ప్రత్యేక జాగ్రత్తలు



హెచ్.ఎస్.భావన

రాజంపేట,జనసముద్రం న్యూస్ అక్టోబర్ 25

ఆంధ్రప్రదేశ్ వాతావరణ శాఖ హెచ్చరించిన కారణంగా నేటి నుండి 29- 10 -2025 వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున బాలరాజుపల్లి చెయ్యేరు నది, గుంజినేరు, సోమశిల బ్యాక్ వాటర్ పరివాహక ప్రాంతాల ప్రజలు గొర్రెల కాపరులు మేకల కాపరులు పశువుల కాపరులు చేపలు పట్టేవారు రైతులు సామాన్య జనం నాది తీరం వద్దకు ఎవరిని వెళ్లనివ్వకుండా నదిని దాటే ప్రయత్నం చేయ కుండా లో తట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజంపేట సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఓబులవారిపల్లె మండల అభివృద్ధి అధికారి సగిలి. విజయరావు ఒక ప్రత్యేక ప్రకటన ద్వారా పత్రికారంగానికి తెలిపారు.

# బర్నేపల్లి వీరమల్లు భౌతికకాయనికి నివాళులర్పించిన మంత్రి మేనల్లుడు మౌర్య రెడ్డి



రాయచోటి,జనసముద్రం న్యూస్ అక్టోబర్ 25

శనివారం రోజు మధ్యాహ్నం మండలంలోని నారాయణరెడ్డి గారిపల్లె గ్రామం,మద్దిరాలపల్లి లో ఉండే టిడిపి కార్యకర్త బర్నేపల్లి వీరమల్లు అనారోగ్యంతో మరణించగా వారి ఇంటి వద్దకు వెళ్లి భౌతికాయానికి ఘన నివాళులర్పించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు మిన్నం రెడ్డి మౌర్య రెడ్డి...

ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు ఎల్లవేళలా కుటుంభ సభ్యుడివలే తోడుంటా.

## - కోటి సంతకాల కార్యక్రమాల లో శ్రీకాంత్ రెడ్డి





గాలివీడు జనసముద్రం న్యూస్ అక్టోబర్ 25

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రచ్చబండ కోటి సంతకాల ఉద్యమంకు ప్రజల నుంచి భారీ స్పందన లభిస్తోంది. ఈ ఉద్యమంలో భాగంగా గాలివీడు మండలంలోని ప్యారంపల్లె, గోపనపల్లె గ్రామాల ప్రజలు, వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన రచ్చబండ – కోటి సంతకాల సేకరణ కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు ఎల్లవేళలా తోడుగా ఉంటా.. కుటుంబ సభ్యుడిగా ఉంటానన్నారు.

రాబోయేది మళ్లీ జగనన్న ప్రభుత్వమే. అందుకు పునాది ఈ కోటి సంతకాల ఉద్యమమే కావాలి అని పేర్కొన్నారు. శ్రీకాంత్ రెడ్డి ప్రజలతో, పార్టీ కార్యకర్తలతో మమేక మయ్యారు.

ఒకేరోజు గాలివీడు మండలం లోని 11 గ్రామాలలోని ప్రజలు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు, నాయకులతోరచ్చబండకోటిసంతకాలకార్యక్రమాలు ను శ్రీకాంత్ రెడ్డి విజయవంతంగా నిర్వహించారు.

ప్రతీ గ్రామంలోనూ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనడం, తమ గళాన్ని ప్రభుత్వ వైద్య విద్య పరిరక్షణ కోసం వినిపించడమంటే, ప్రజల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపైన, మాజీ ముఖ్యమంత్రి జగన్‌పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనంగా నిలుస్తోంది.

ప్రతి గ్రామంలోనూ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనడం, తమ సంతకాలతో ఉద్యమాన్ని బలోపేతం చేయడం, వైఎస్సార్ కాంగ్రెస్ పట్ల ఉన్న విశ్వాసానికి, జగనన్న పాలన పట్ల ఉన్న ఆశకు నిదర్శనంగా నిలిచింది.

శ్రీకాంత్ రెడ్డి కార్యకర్తలతో ఆత్మీయంగా మమేకమై, వారి అభిప్రాయాలు, ఆవేదనలు స్వయంగా విన్నారు. కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా నేను మీ ముందుంటా. మీ కష్టాలు నా బాధలు, మీ విజయమే నా గర్వం," అని అన్నారు.ప్రజల్లో జగన్ మోహన్ రెడ్డి పట్ల ఉన్న విశ్వాసమే వైఎస్సార్ కాంగ్రెస్ పునరాగమనానికి బలం అవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ లీగల్ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా సుదర్శన్ రెడ్డి, మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషన్ రెడ్డి,మాజీ ఎంపిపి బండి చిన్నరెడ్డి,మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గుమ్మా అమర్నాథ్ రెడ్డి , నిజాముద్దీన్, సర్పంచులు ఉమా ప్రభాకర్, ఉమాపతి రెడ్డి, కామసాని చెన్న కేశవరెడ్డి, వైసీపీ నాయకులు మద్దిరాల భానుమూర్తి రెడ్డి,వాటర్ షెడ్ చైర్మన్ నల్లాబత్తుని రమణా రెడ్డి, ఉప సర్పంచ్ చిన్న వెంకటరమణా రెడ్డి, నాయకులు నల్లాబత్తుని అంకన్న,,రమణా రెడ్డి,మహాబూబ్ బాషా, నజీర్, బాబ్జాన్, నజీర్, అరిపుల్లా,చెన్నా రెడ్డి, రాజా రెడ్డి,తమటం చిన్నప రెడ్డి, పెదకంటి కొత్తపల్లె రమణా రెడ్డి, తాటి రెడ్డి బయ్యా రెడ్డి,కోటకాడపల్లె భార్గవ్ రెడ్డి, సోషల్ మీడియా శివారెడ్డి, బండి బసిరెడ్డి,ఎస్.సి నాయకులు రాజకుమార్, రెడ్డెయ్య, శ్రీనివాసులు, చంద్ర, జనార్దన్,కుదుముల బయారెడ్డి,మిట్టపల్లె కృష్ణారెడ్డి, జనార్దన్ రెడ్డి,శివ రామప్ప నాయుడు, బక్కి నాయుడు,చంద్రబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడి

## వివాహానికి తరలివెళ్లిన మాచర్ల టిడిపి నాయకులు





జనసముద్రం న్యూస్, మాచర్ల, అక్టోబర్ 25:

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పెద్ద కుమారుడైన గౌతమ్ రెడ్డి వివాహ కార్యక్రమం గుంటూరులో జరుగుతున్న సందర్భంగా మాచర్ల పట్టణానికి చెందిన పలువురు టిడిపి నాయకులు ప్రత్యేక వాహనంలో తరలి వెళ్ళటం జరిగింది.

# సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ జట్టుకు ఎంపికైన ఇందు



లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ అక్టోబర్ 25

లక్కిరెడ్డిపల్లి మండలం చౌటపల్లి పంచాయతీ గొల్లపల్లికి చెందిన సోడి వెంకటేశ్వర్లు కుమార్తె సోడి ఇందు ఎస్ వి యూనివర్సిటీలో బీకాం తృతీయ సంవత్సరం చదువుతోంది ఈమె సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ మహిళా విభాగంలో ఎంపికైనట్లు ఆమె తల్లిదండ్రులు తెలిపారు ఇందు ఇప్పటివరకు వరుసగా మూడు సంవత్సరాలు ఎంపిక కావడం మాకు ఆనందంగా ఉందని కుటుంబ సభ్యులు తెలియజేశారు పోటీల్లో పాల్గొని సత్తా చాటి మండలానికి నియోజకవర్గానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నామని తెలియజేశారు.

# రాష్ట్ర సచివాలయ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి.

-నల్లపల్లి విజయ్ భాస్కర్. -రాష్ట్ర అధ్యక్షులు.

-ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్.



కుందుర్పి, అక్టోబర్ 25 జనసముద్రంన్యూస్:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరరరర పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ద్వారా ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి 11 సంవత్సరాలు కావస్తున్న అమరావతిలో పనిచేస్తున్న రాష్ట్ర సచివాలయ ఉద్యోగస్తులకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు కేటాయించకపోవడం సరైనది కాదని ,ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ,నల్లపల్లి, విజయ భాస్కర్ విమర్శించారు. శనివారం కుందుర్పిలో ఈ సందర్భంగా నల్లపల్లి విజయభాస్కర్ విలేకరులతో మాట్లాడుతూ 2019 న ఫిబ్రవరి 13 న రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో పనిచేసే ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని జీవో నెంబర్ 66 ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు., ఈ ఉత్తర్వుల మేరకు రాష్ట్ర సచివాలయంలో పనిచేసే గెజిటెడ్ ఉద్యోగులు , విభాగాల అధిపతులకు చదరపు గజం 4500 రూపాయలతో 200 చదరపు గజాలు, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు , వివిధ శాఖల ఉన్నతాధికారులకు చదరపు గజం 4000 రూపాయలతో 170 చదరపు గజాల ఇంటి స్థలాలు మంజూరు చేయాల్సి ఉందన్నారు. కానీ 2019 నుండి 2025 వరకు ఈ ప్రభుత్వ ఉత్తర్వులు అమలు కాకపోవడం శోచనీయం అన్నారు. గత ప్రభుత్వంలో రాజధాని విషయంలో ఏర్పడిన సందిగ్ధం దృష్ట్యా ఉద్యోగులు అమరావతిలో ఇళ్ల స్థలాలు అడగలేకపోయారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అమరావతిని ప్రతిష్టాత్మకంగా నిర్మించాలనే దృఢ సంకల్పంతో ఉన్న ఈ తరుణం లో ఉద్యోగుల కు ఇళ్ల స్థలాలు కేటాయిస్తే మరింత ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఆమోద యోగ్యమైన ధరలకు ఇంటి స్థలాలు కేటాయిస్తే రాష్ట్ర ఖజానా కు అధిక మొత్తంలో ఆదాయం లభిస్తుందని, రాజధాని ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు, మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన కు ఆస్కారం ఉంటుందని అన్నారు. అంతేగాకుండా హైదరాబాద్ నుండి రాకపోకలు తగ్గి తమ పని పై ఎక్కువ సమయాన్ని వెచ్చించడం జరుగుతుందని అన్నారు. ఉద్యోగులు రాజధాని అభివృద్ధి పనులలో ప్రత్యక్షంగా పాల్గొనడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలు త్వరిత గతిన పూర్తికావడం జరుగుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన జరిగినప్పుడు ఉద్యోగులు ఉన్న ఫలంగా హైదరాబాద్ లోని తమ శాశ్వత నివాసాలను, కుటుంబాలను వదిలి రాష్ట్ర అభివృద్ధి కోసం వచ్చారని అటువంటి ఉద్యోగులకు శాశ్వత ఇంటి స్థలాలు ఇచ్చి గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని అన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దుర్మార్గం.



పుల్లల చెరువు,అక్టోబర్ 26 జనసముద్రం న్యూస్.

కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమని వైసిపి మండల కన్వీనర్ దోమకాల.వెంకటేశ్వర్లు అన్నారు.పుల్లల చేరువులోని రైస్ మిల్లు లో ప్రజా ఉద్యమం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం వైద్యవిద్యను పేదలకు దూరం చేసిందని ఆయన ఆరోపించారు.రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల ప్రైవేటీకారణకు వ్యతిరేకంగా పార్టీ ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని, ఈ నెల 28 వ తేదీనుంచిరాష్ట్రవ్యాప్తంగాఉద్యమాన్ని చేపట్టనుందన్నారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రైవేట్ చేతుల్లోకి ఇవ్వాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయం పేదలపై భారం మోపడమేనన్నారు.వైఎస్సార్ ఆలోచనల స్ఫూర్తితో వైసీపీ ప్రజల ఆరోగ్యం కోసం పోరాటం చేస్తుందన్నారు.మండల పరిషత్ ఉపాధ్యక్షులు లింగంగుంట్ల.రాములు మాట్లాడుతూ, పేదల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆసుపత్రుల ప్రైవేటీకారణకు కోసం ప్రతి గ్రామంలో ఉద్యమం నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొర్లకుంట.జానకి రఘు,వేముల వెంకటేశ్వర్లు,సుబ్బయ్య యాదవ్, కాయకోకుల. బచ్చయ్య,కంచర్ల.ఏడుకొండలు,కుడుముల కాశయ్య, కాషా హనుమంతరావు, వంకర పోయిన ఆంజనేయులు, గొడుగు రామాంజి, నీలం దానియేలు, ఆకుల పెద్ద చెన్నయ్య, వేముల రవణమ్మ, బడిపాటి ఆనందరావు , తదితరులు పాల్గొన్నారు

# అనారోగ్యంతో మృతి చెందిన మైనార్టీ నాయకుడికి ఎంపీపీ, మాజీ ఏంపిపి నివాళులు




లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 25

లక్కిరెడ్డిపల్లె.. మండలంలోని కోణంపేట కు చెందిన హెూటల్ భాష సోదరుడు కుమారుడు రఫీ (35) గురువారం అనారోగ్యాంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న స్థానిక ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్య లు శుక్రవారం షఫీ భౌతికాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను విమర్శించారు.

వీరితోపాటు కోనంపేట మాజీ సర్పంచ్ కొండా ప్రసాద్ రెడ్డి, సర్పంచులు వెంకటనారాయణ రెడ్డి, జనార్దన్ రెడ్డి, స్థానిక మైనార్టీ నాయకులు మాసూల్ సాబ్, మస్తాన్ వలి, పురుషోత్తం, రామయ్య, తదితరులు ఉన్నారు.




sPublished by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram